తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
జ్రా. జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

గురువారం
17 సెప్టెంబర్ 2026

పేజీలు - 12

# పాత కాంగ్రెస్ పాతర వలసవాదుల జాతర



- పని చేసిన కార్యకర్తలు పక్కన పడేసి పైరవీ కారుల రాజ్యం
- బీఆర్ఎస్ తో పోరాడిన వారికి వీధి పాలు, అవమానాలు
- డబ్బు, కులం, లాబీయింగ్‌తో వలసవాదుల హవా
- త్యాగాలు మరచి అహంకారం
- పార్టీకి మళ్ళీ అపజయం?
- ఏ పార్టీలో అయినా పని చేసే వారు పరాయి వారేనా..?

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) : బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడంలో కంటికి రెప్పలా కాపాడిన పాత కార్యకర్తలు, సామాజిక వేత్తలు, నాయకులు నేడు పూర్తిగా పక్కన పడేయబడ్డారు. వారి కష్టార్జితం మీదనే నేటి నాయకులు అధికార పదవులు, హోదా, దర్పం అనుభవిస్తున్నారు. కానీ నాడు చెమటోడ్చి, రక్తం కక్కి, కేసులు ఎదుర్కొని పార్టీని కాపాడిన వారు నేడు చెరిపివేయబడ్డారు. పార్టీ కోసం అన్నం, నీళ్లు మానుకుని, కుటుంబాలను పట్టించుకోకుండా రోడ్లపై తిరిగిన వారికి ఇప్పుడు పార్టీలో అవమానాలు తప్పడం లేదు. వారికి ఒక్క నామినేటెడ్ పదవి కూడా ఇవ్వడం లేదు. క్యాంపు కార్యాలయం వైపు కూడా చూడని స్థితి. వారు ఇప్పుడు పార్టీలో తిరుగుబాటు బావుటా ఎగురవేశారు.**

తాజాగా బెల్లంపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మరీ తమ గోడు వెళ్ళబోసుకోవడం శోచనీయం. పార్టీ కోసం పని చేసిన క్రమంలో ఎన్ని అవమానాలు, బెదిరింపులు, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా వారు వెనకడుగు వేయలేదు. ఇతర పార్టీల నుంచి వచ్చే బహుమానాలకు, ఆఫర్లకు ఎన్నడూ లొంగలేదు. కేవలం కాంగ్రెస్ పార్టీ కోసం, గాంధీ కుటుంబం చేసిన త్యాగాల కోసం, రేవంత్ రెడ్డి నాయకత్వం కోసమే నిలబడ్డారు. చిరిగిన చొక్కా తొడిగి, ఖాళీ జేబులతో కూడా కాంగ్రెస్ కండువాను, జెండాను పదిలంగా కాపాడుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ను సర్వనాశనం చేయాలని ప్రయత్నించినప్పుడు, మాజీ ఎమ్మెల్యే ప్రతి సందర్భంలో ఇబ్బందులు పెట్టినప్పుడు కూడా సామాన్య కార్యకర్తలు ఒంటరిగా నిలబడి పోరాడారు. వారి సజీవ సాక్ష్యులు ఇప్పటికీ కేసుల పాలు అయి కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. కానీ అధికారం వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అందలం ఎక్కిన నాయకులు పాత కార్యకర్తలను కనుచూపు మేరలో కూడా చూడడం లేదు. పని చేసిన వారిని కనపడకుండా చేసి, క్యాంపు కార్యాలయాలకు రాకుండా అవమానాలు చేసి, పల్లకి ఎక్కిన నాయకులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. అధినాయకులకు పార్టీలు మారినంత సులువుగా క్యాడరును మార్చేస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం, గెలుపు కోసం రక్తం కక్కిన వారు పరాయి వారైపోయారు. ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన వారు రాజ్యమేలుతున్నారు. ఎక్కడ చూసినా వారి హడావుడి మాత్రమే కనిపిస్తోంది. పాత చెవులకన్నా కొత్త కొమ్ములకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. డబ్బు ఉంటే, కులం ఉంటే, లాబీయింగ్ ఉంటే మాత్రమే అవకాశాలు దక్కుతున్నాయి. కొందరు నాయకులు డబ్బుందని భావిస్తే మరికొందరు కులం కూడా పెడుతుందని భావిస్తున్నారు. మరికొందరు లాబీయింగ్‌తో నెట్టుకుని రావచ్చనే భ్రమలో ఉన్నారు. అధికారం లేని సమయంలో అందరినీ ఆత్మీయంగా పలకరించినట్లు నటించిన వారు, క్రమశిక్షణ, అవినీతి రహిత వ్యక్తిగా బిల్డప్ చేసుకున్న వారు నేడు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. వారసత్వాలు సహకరించవని ప్రగల్భాలు పలికిన వారు ఇప్పుడు వారసుల పేరుతో రివ్యూ మీటింగులు ఏర్పాటు చేసి పెత్తనం చెలాయిస్తున్నారు. ఇది శోచనీయం. పార్టీ కోసం పని చేసిన వారికి ఎక్కడా గుర్తింపు లేకుండా పోయింది. ఎలాంటి పదవులు దక్కలేదు. కేవలం ఇద్దరు ముగ్గురికి మాత్రమే పార్టీ పదవులు ఇచ్చారు. మిగతా వాళ్లంతా వీధి పాలైపోయారు. ఒక్కొక్క నాయకుడి ఒక్కో స్టైల్. ఒకరు 'నేను మాత్రమే సీనియర్' అనే అహంకారం, మరొకరు 'నేను మాత్రమే ప్రభావం చూపగలను' అనే మనస్తత్వం, ఇంకొకరు 'నేను మాత్రమే లాబీయిస్ట్' అనే భ్రమలో ఉన్నారు. ఆ నాయకుడి వద్దకు వెళ్తే 'నా వద్దకు రావద్దు, నా వాళ్లు అటు వెళ్లొద్దు' అని కఠిన షరతులు వేస్తున్నారు. దీంతో క్యాడర్ కు ఊపిరి ఆడడం లేదు. పదేళ్లు వర్ధిల్లే పార్టీని పాతాళానికి తొక్కే విధంగా కొందరు నాయకుల తీరు ఉంది. దీంతో పార్టీపై ఉన్న ప్రేమ, సానుభూతి తగ్గుతోంది. నిర్విరామంగా మిగతా 14లో..

## వైద్యాధికారులు అందుబాటులో ఉండాలి

- ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి...
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి..







**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 16 (జనం సాక్షి):** ఈ సీజన్లో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి తెలిపారు. బుధవారం వరంగల్ జిల్లాలోని దుగ్గొండి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టోర్ రూమ్, గదులను రికార్డును రిజిస్టర్లను, పరిశీలించి వైద్య సిబ్బందితో మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి చురుకుగా ఉన్న సిబ్బంది చేత వైద్యం కోసం వచ్చే రోగులకు సేవలు అందించే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. ఆరోగ్యం కేంద్రం పరిసరాలలో రాత్రిపూట లైటింగ్ ఉండేలా చర్యలు చేపట్టి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏ క్షణాన గ్రామీణ ప్రాంత ప్రజల నుండి ఫోన్లు రాగానే స్పందించి వైద్యం అందించే విధంగా చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. వైద్య సిబ్బంది అందుబాటులో లేకుంటే అధికారులకు ఫోన్లు వస్తే సిబ్బందిపై చర్యలు చేపడతామని ఆమె హెచ్చరించారు. ఆరోగ్య కేంద్రం పరిసరాలలో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రత పాటించేలా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. రోగులకు వైద్య సేవల కోసం వచ్చేవారికి తాగునీటి సౌకర్యం తో పాటు ఇతర సేవలు అందించాలని ఆమె తెలిపారు ఆరోగ్య కేంద్రం పరిసరాలలో సరైన టాయిలెట్స్ సౌకర్యం కూడా ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని స్థానిక సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్ కోరగా టాయిలెట్ సౌకర్యం కోసం చర్యలు చేపట్టాలని ఆమె సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి ఎమ్మార్వో సమ్మక్క, వైద్యాధికారులు, స్థానిక సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఖబడ్దార్ హమారా ప్రసాద్

- అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి





**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 16, (జనంసాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, కించపరిచే విధంగా పోస్టులు చేసిన హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ మాట్లాడుతూ.. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై ప్రభుత్వం, పోలీసులు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 18న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన 'కల్పిత నాయకుడు' పుస్తకాన్ని ప్రభుత్వం వెంటనే అడ్డుకోవాలని కోరారు. అనంతరం హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంటోళ్ల వెంకటస్వామి, కొంతం మురళీధర్, ఎలమల రాజేశ్వర్, ఎలమల ప్రభాకర్, ఆకుల రమేష్, దరువు భోజన్న, సందీప్, మసీదు రమేష్, కప్పకంటి సురేష్, నరేందర్, సేపురి సిద్ధార్థ, రావుల వినేందర్, పురుషోత్తం, రాజలింగం, గుండా సతీష్, మాడస్తూ భూమేష్, బత్తుల రాజు, సంపత్, దినేష్, వినోద్, గంగాధర్, తదితర జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు జరిగింది విద్రోహమే

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 16 ( జనం సాక్షి)** 1948 సెప్టెంబర్ 17 తేదీన జరిగింది తెలంగాణ ప్రజలకు విద్రోహమేనని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. సెప్టెంబర్ 17న నిరసన దినంలి పాటించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన ఖిలా వరంగల్ పెట్రోల్ పంప్ విద్యానగర్లో కార్యక్రమం చేశారు. నాటి తెలంగాణ రాజ్య పాలకులైన నైజాం నవాబు దుర్మార్గ విధానాలకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అభివృద్ధి చెంది కమ్యూనిస్టులు నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారనే భయంతో నెహ్రూ ప్రభుత్వంతో నైజాం నవాబు రాజీపడి తెలంగాణ రాజ్యాన్ని యూనియన్ లో కలిపాడని వారు తెలిపారు.నైజాం ప్రభుత్వం రజాకార్ల దుర్మార్గాలకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ రైతాంగ పోరాటాన్ని అణచివేసేందుకు నాటి నెహ్రూ ప్రభుత్వం హోం మంత్రి వల్లభాయ్ పటేల్ ద్వారా లిఆపరేషన్ పోలోలి పేరిట తెలంగాణ రాజ్యాన్ని దురాక్రమించిందని వారు విమర్శించారు.భూమి కోసం జరిగిన పోరాటం విముక్తి ప్రాంతంగా ఒక నూతన వ్యవస్థను నిర్మాణం చేసుకునే శైశవ దశలోనే అంతమొందించాలని యూనియన్ సైన్యాలు గ్రామాల మీద పడి చేసిన హత్యాకాండలో వేలాది మంది అమరులయ్యా రన్నారు నేడు చారిత్రక వాస్తవాలను మరుగున పరుచుటకు వివిధ దోపిడి వర్గ పార్టీలు దుష్ట ప్రయత్నాన్ని కొనసాగిస్తున్నాయని అందులో నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి ఈ పోరాటాన్ని హిందూ ముస్లింల మధ్య జరిగిన జరిగినదిగా చిత్రీకరించాలని చూస్తున్నది అన్నారు. 2014 నుండి నేటి వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దాని మిత్ర పక్షాలు సామ్రాజ్యవాద దేశాల తొత్తులేనని అన్నారు .మోడీ ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాధానికి లొంగిపోయి దేశాన్ని తాకట్టు పెడుతున్నదని హిందూ ఫాసిస్ట్ విధానాలను అమలు చేస్తున్నదని వీటికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాలు చేయడమే మార్గమని అన్నారు. ఈ సభలో మానవహక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు ఏఐకేఎంఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు జక్కుల తిరుపతి ఉపాధ్యక్షులు గట్టి కృష్ణ ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు బండి కుమార్ ఏఐకేఎంఎస్ నాయకులు బండి వెంకటేశ్వర్లు ఇనుముల కృష్ణ సలిపాల రమేష్ ఐలయ్య లతోపాటు ప్రజాసంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజనులలను మోసం చేసిన ఘనుడు మాజీ సీఎం కెసిఆర్

- ఎస్టీ జాబితాలో చేర్చిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుంది
- చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 16 ( జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులలను మోసం చేసిన ఘనత మాజీ సీఎం కెసిఆర్ కే దక్కుతుందని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్ అన్నారు. బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయం ఆవరణలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1976లో గిరిజనులలను ఎస్టీ జాబితాలోకి చేర్చిన ఘనత స్వర్గీయ ఇందిరా గాంధీకి దక్కిందని అన్నారు. మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ గిరిజన నేత, ఉద్యమ నాయకుడు రవీంద్ర నాయక్ని తెలంగాణ భవన్ ముందర మెడ బట్టి గెంటి బట్టలు చింపి అవమాన పరిచిన రోజులు ప్రతి ఒక్క గిరిజన బిడ్డకు గుర్తుందని ఎమ్మెల్సీ రాములు నాయక్ని అవమాన పరిచిన రోజులు గుర్తుకు ఉన్నాయన్నారు.ఎస్టీ సబ్ ప్లాన్ను అమలు చేసి ఎస్టీల అభి వృద్ధికి కృషి చేస్తే కెసిఆర్ నిర్లక్ష్యం చేసి నిధులను ప్రక్క దారి పట్టించాడని పేర్కొన్నారు. ఐటీడీఎలను ఏర్పాటు చేసి గిరిజనుల అభి వృద్ధికి కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులు ఎస్టీ ఆదివాసీల సంక్షేమం అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని గిరిజన ప్రాంతాల అభివృద్ధి, విద్య, ఉపాధి, మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గిరిజనులకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించి సొంత స్థలం ఉండి ఇల్లు లేని గిరిజనులు, దళితులు, వెనుకబడిన వర్గాల వారికి శాశ్వత గృహాలను నిర్మించి ఇస్తుందన్నారు. అలాగే ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం క్రింద గిరిజన ప్రాంతాల్లోని వ్యవసాయ భూములకు సాగునీరు అందించడానికి సౌరశక్తి ఆధారిత పంపు సెట్ల ఏర్పాటు నీటి వసతుల కల్పన కోసం ఈ ప్రత్యేక పథకాన్ని ప్రారంభించిందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువత స్వయం ఉపాధి పొందేందుకు వీలుగా రూ. 3 లక్షల వరకు రుణాలు, సబ్సిడీలను అందిస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారన్నారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు రోడ్లు ఏజెన్సీ (గిరిజన) ప్రాంతాల్లో తాగునీరు, సాగునీటి అవసరాల కోసం చెక్ డ్యామ్ల నిర్మాణం, గ్రామీణ రోడ్ల విస్తరణ పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు .గిరిజన ప్రాంతాలలో పెండింగ్లో ఉన్న రోడ్లు మరియు ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన అటవీ అనుమతులను ఇచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.గిరిజన తండాలు, గ్రామాలలో విద్యుత్ వ్యవస్థను మెరుగుపరచడానికి కొత్తగా 33/11 ఖఎ సబ్స్టేషన్లను ఏర్పాటుకు కృషి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి పథకం ద్వారా గిరిజన మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారన్నారు.గృహ జ్యోతి పథకం అర్హులైన గిరిజన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ చేయూత (రాజీవ్ ఆరోగ్యశ్రీ) ఉచిత వైద్య పరిమితిని రూ. 10 లక్షలకు పెంచడం వల్ల ఏజెన్సీ ప్రాంతాల్లోని పేద గిరిజనులకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేసారు.ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో గిరిజన ప్రాంతాలకు అభివృద్ధి నిధులు ప్రత్యేకంగా కేటాయించే విధానం ప్రారంభమైందని ఎస్టీ లపై అఘాయిత్యాలను నిరోధించడానికి ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చిన ఘనత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్టిలకు కుల సంఘాల భవనాలు నిర్మించి ఇస్తామని చెప్పి మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ కే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు భూక్య మైబు సింగ్ రాథోడ్, సర్పంచులు బోడ రవి నాయక్, రామచంద్రు నాయక్, లావుడియా చందు, బోడ వీరా సింగ్, నాయకులు భూక్య సురేష్, హనుమనాయాక్, వెంకన్న, ఈర్య నాయక్, రవి నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వీరన్న నాయక్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గుగులోత్ ఈర్య నాయక్, చెరువు కొమ్ము తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య రవీందర్, నర్సింహా నాయక్, ఈర్య నాయక్, ఉప సర్పంచ్లు బానోత్ రమేష్ నాయక్, కొర్ర మోహన్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ బానోత్ వీరన్న నాయక్, నాని, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో తొమ్మిదవ జాతీయ పోషణ మాసం



**మహా ముత్తారం సెప్టెంబర్16 (జనం సాక్షి)** అంగన్వాడీ కేంద్రంలో 9వ జాతీయ పోషణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం మండలంలోని మాదారం అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బెల్లంకొండ లక్ష్మి కిష్టయ్యను ఆహ్వానించుకొని కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ ముందుగా పోషణ మాసం ప్రతిజ్ఞ చేశారు. పోషక ఆహార ప్రాముఖ్యతల గురించి వివరంగా తెలియజేశారు. బాలామృతంలో టి హెచ్ ఆర్ రెసిపిస్ అన్ని తయారు చేసే విధానం పట్ల తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లంకొండ లక్ష్మి కిష్టయ్య, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ టీచర్, ఆయా, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వెల్లంపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ్మాస కార్యక్రమం



**టేకుమట్ల సెప్టెంబర్ 16 జనంసాక్షి** టేకుమట్ల మండలంలోని వెల్లంపల్లి అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ మాధవి మేడం ఆధ్వర్యంలో పోషణ మాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అనంతరం సూపర్వైజర్ మాధవి మాట్లాడుతూ ఈ సంవత్సరము థీమ్ వచ్చేసి'మన అంగన్వాడి మన బాధ్యత' ' రెసిపీస్' మీద ఈరోజు పిల్లలకి బాలమృతంతో రకరకాల వంటకాలు చేసి పెట్టుకోవచ్చు అందులో చాలా పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు ఉన్నవి అలాగే పిల్లల చేతులను శుభ్రంగా కడిగించి ఆహారము ఇవ్వాలి.గుడ్లు, ఆకుకూరలు ,పండ్లు, చిరుధాన్యాలు, పప్పు దినుసులు, ఎక్కువగా మీపిల్లలకు పెట్టి ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాలని తల్లులకు గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ఎండీ హకీం , మాధవి మేడం, అంగన్వాడి టీచర్ వనమాల సుమలత ,ఆయాలు లక్ష్మి, సింధుజ బాలింతలు గర్భిణీలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక,ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి

## మండల విద్యాశాఖ అధికారి చంద్రమౌళి



**వేలేరు సెప్టెంబర్ 16(జనం సాక్షి)** వేలేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 70వ స్కూల్ గేమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి చంద్రమొగలి పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థి దశలో క్రీడలు ఎంతో ఉల్లాసాన్ని కలిగిస్తాయని మానసిక ప్రశాంతతకు ఈ క్రీడలు ఎంత దోహదపడతాయని అన్నారు. జి.ఎస్.ఎఫ్ క్రీడల్లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిల్లా యాదగిరి,ఎస్ ఎఫ్ జి మండల చైర్మన్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు ,క్రీడల కూడా ఎంతో అవసరమని ఈ మండల స్థాయి క్రీడలలో బాగా ఆడి, జిల్లా స్థాయి ,రాష్ట్ర స్థాయిలో కూడా వేలేరు మండలానికి క్రీడలలో బహుమతులు రావాలని, క్రీడలలో గెలుపు ,ఓటములు సహజమని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకర్, ఎస్ జి ఎఫ్ కన్వీనర్ సత్యం గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ ఉపాధ్యాయులు, విద్యార్థులు ,క్రీడాకారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు..

# హెచ్డిఎఫ్సి పరివర్తన సహకారంతో సంపూర్ణ గ్రామీణ అభివృద్ధి



**గంగారం సెప్టెంబర్ 16 (జనం సాక్షి)** గంగారం మండల పరిధిలోని హెచ్డిఎఫ్సి బ్యాంకు వారి ఆర్థిక సహాయంతో, ఎస్ ఎం సెహగల్ ఫౌండేషన్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి సంపూర్ణ గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల మరియు సురక్షిత త్రాగునీటి శుద్ధి కేంద్రాలను ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్డిఎఫ్సి బ్యాంకు సి ఎస్ ఆర్ మేనేజర్ ఆసియా వచ్చి పర్యవేక్షించడం జరిగింది. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి అక్కడ ఈ ఏర్పాటు చేసినటువంటి వసతులను డాక్టర్లు మరియు స్టాఫ్ నర్సుల ద్వారా వాటి యొక్క ఉపయోగం ఎంతవరకు ఉందని అడిగి తెలుసుకున్నారు. ఇదే క్రమంలో గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో మాట్లాడి అదే విధంగా విద్యార్థులకు ఏర్పాటు చేసినటువంటి స్మార్ట్ క్లాస్ లేబరేటరీ లైబ్రరీ బుక్స్ వంటి వాటి గురించి పిల్లల ద్వారా చేపించి తెలుసుకోవడం జరిగింది. ఈ క్రమంలో గంగారం సురక్షిత త్రాగునీటి శుద్ధి కేంద్రం ప్రారంభోత్సవం చేసి అక్కడ కమ్యూనిటీ సభ్యుల ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని వారికి దీని ద్వారా వచ్చే ఆదాయం గురించి అదే విధంగా ఆదాయాన్ని ఎలా పెంచుకోవాలి అనే విషయాల గురించి తెలియజేశారు. ఈ సంవత్సరం చేయబోయే పనుల్లో భాగంగా తిరుమల గండి, కామారం, మద్రిగూడెం పాఠశాలల మరమ్మత్తులను పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు పాల్గొని హెచ్డిఎఫ్సి బ్యాంక్ అంటే గతంలో మాకు ఎప్పుడూ తెలిసేది కాదని మారుమూల ప్రాంతంలో ఆ బ్యాంకు గురించి విన్నది కూడా లేదని కానీ ప్రస్తుతం మా గ్రామాలలో ఎంత గొప్ప అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నందుకు మేము హెచ్డిఎఫ్సి బ్యాంకు వారికి మా కృతజ్ఞతలు ఈ ఎంత చెప్పినా తక్కువే అని వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎం సెహగల్ ప్రోగ్రాం లీడ్ శివశరణప్ప, ప్రోగ్రాం అసోసియేట్ ధనుంజయ మరియు ఎస్ఎం సెహగల్ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# గిరిజనులను మోసం చేసిన ఘనుడు మాజీ సీఎం కెసిఆర్

- ఎస్టీ జాబితాలో చేర్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుంది
- చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 16 ( జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులను మోసం చేసిన ఘనత మాజీ సీఎం కెసిఆర్ కే దక్కుతుందని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్ అన్నారు. బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయం ఆవరణలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1976లో గిరిజనులను ఎస్టీ జాబితాలోకి చేర్చిన ఘనత స్వర్గీయ ఇందిరా గాంధీకి దక్కిందని అన్నారు. మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ గిరిజన నేత, ఉద్యమ నాయకుడు రవీంద్ర నాయక్ ని తెలంగాణ భవన్ ముందర మెడ బట్టి గెంటి బట్టలు చింపి అవమాన పరిచిన రోజులు ప్రతి ఒక్క గిరిజన బిడ్డకు గుర్తుందని ఎమ్మెల్సీ రాములు నాయక్ ని అవమాన పరిచిన రోజులు గుర్తుకు ఉన్నాయన్నారు.ఎస్టీ సబ్ ప్లాన్ ను అమలు చేసి ఎస్టీల అభి వృద్ధికి కృషి చేస్తే కెసిఆర్ నిర్లక్ష్యం చేసి నిధులను ప్రక్క దారి పట్టించాడని పేర్కొన్నారు.ఐటీడీఎలను ఏర్పాటు చేసి గిరిజనుల అభి వృద్ధికి కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులు ఎస్టీ ఆదివాసీల సంక్షేమం అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని గిరిజన ప్రాంత అభివృద్ధి, విద్య, ఉపాధి, మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గిరిజనులకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించి సొంత స్థలం ఉండి ఇల్లు లేని గిరిజనులు, దళితులు, వెనుకబడిన వర్గాల వారికి శాశ్వత గృహాలను నిర్మించి ఇస్తుందన్నారు. అలాగే ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం క్రింద గిరిజన ప్రాంతాల్లోని వ్యవసాయ భూములకు సాగునీరు అందించడానికి సౌరశక్తి ఆధారిత పంపు సెట్ల ఏర్పాటు నీటి వసతుల కల్పన కోసం ఈ ప్రత్యేక పథకాన్ని ప్రారంభించిందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువత స్వయం ఉపాధి పొందేందుకు వీలుగా రూ. 3 లక్షల వరకు రుణాలు, సబ్సిడీలను అందిస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారన్నారు.గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు రోడ్లు ఏజెన్సీ (గిరిజన) ప్రాంతాల్లో తాగునీరు, సాగునీటి అవసరాల కోసం చెక్ డ్యామ్‌ల నిర్మాణం, గ్రామీణ రోడ్ల విస్తరణ పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు .గిరిజన ప్రాంతాలలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు మరియు ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన అటవీ అనుమతులను ఇచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్టీలకు కుల సంఘాల భవనాలు నిర్మించి ఇస్తామని చెప్పి మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ కే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు భూక్య మైబు సింగ్ రాథోడ్, సర్పంచులు బోడ రవి నాయక్, రామచంద్రు నాయక్, లావుడియా చందు, బోడ వీరా సింగ్, నాయకులు భూక్య సురేష్, హనుమానాయక్, వెంకన్న, ఈర్య నాయక్, రవి నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వీరన్న నాయక్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గుగులోత్ ఈర్య నాయక్, చెరువు కొమ్ము తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య రవీందర్, నర్సింహా నాయక్, ఈర్య నాయక్, ఉప సర్పంచ్లు బానోత్ రమేష్ నాయక్, కొర్ర మోహన్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ బానోత్ వీరన్న నాయక్, నాని, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలోపేతమే ధ్యేయంగా సాగుతున్న మహేష్ కుమార్ గౌడ్

## వరంగల్ డీసీసీ అధ్యక్షుడు అయూబ్



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 16 (జనం సాక్షి)**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ అధ్యక్షుడిగా రెండు సం. విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఎమ్మెల్యేల నివాస క్యాంపు కార్యాలయంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఆయనను శాలువాతో సత్కరించి వరంగల్ జిల్లా ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు...ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు అయూబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయడంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వం కీలకంగా నిలుస్తోందని అన్నారు...కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల కోసం పోరాటం.. ప్రజల సంక్షేమం కోసం నిలబడే సిద్ధాంతం అని పేర్కొంటూ, ఆ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు...తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుండేలా నాయకత్వం అందిస్తున్నారని అన్నారు.రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయి పదవులు అధిరోహిస్తూ ప్రభుత్వపరంగా పార్టీ పరంగా మరింత బలమైన ప్రజా శక్తిగా తీర్చిదిద్దుతూ, ప్రతి కార్యకర్తకు అండగా నిలిచి, ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే దిశగా మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వం కొనసాగాలని అయూబ్ ఆకాంక్షించారు.

# కుట్టు మిషన్ల దరఖాస్తు గడువు ఈ నెల 30 వరకు పొడిగింపు

## మహమ్మద్ మసూద్



**బచ్చన్నపేట సెప్టెంబర్ 14 ( జనం సాక్షి):**బీసీ మహిళల ఆర్థిక ఎదగడానికి స్వయం ఉపాధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇంటింటికీ కుట్టు మిషన్ పథకం దరఖాస్తు గడువును ఈ నెల 30 వరకు పొడిగించినట్లు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ మసూద్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ మహిళలు సొంత కాళ్లపై నిలబడి స్థిరమైన ఆదాయం పొందాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. బచ్చన్నపేట మండల పరిధిలోని గ్రామాల బీసీ మహిళలు ఈ అవకాశాన్ని వదులుకోవద్దని, పెంచిన గడువు ప్రకారం ఈ నెల 30వ తేదీ లోగా అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించి అర్హులైన బీసీ మహిళలందరికీ ఈ పథకం చేరేలా సహాయపడాలని పిలుపునిచ్చారు.

# 62 ఏళ్లుగా.. ఒకే గణనాథుడికి పూజ


## మహారాష్ట్ర నుంచి తరలివస్తున్న భక్తులు



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 16,(జనం సాక్షి):** నిర్మల్ జిల్లా తానూర్ మండలం భోసి గ్రామంలో 62 ఏళ్లుగా ఒకే గణపతిని భక్తిశ్రద్ధలతో పూజిస్తున్నారు. 1963లో ప్రారంభమైన ఈ సంప్రదాయం నేటికీ కొనసాగుతోంది. ఇక్కడ కర్రతో తయారు చేసిన వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ప్రత్యేకతగా నిలుస్తోంది.నవరాత్రుల అనంతరం చివరి రోజున గణనాథుడిని గ్రామంలో అంగరంగ వైభవంగా ఊరేగిస్తారు. అనంతరం వాగు నీటిని చల్లి విగ్రహాన్ని నిమజ్జనం చేయకుండా ప్రత్యేక గదిలో భద్రపరుస్తారు. వచ్చే ఏడాది వినాయక చవితి సందర్భంగా అదే విగ్రహాన్ని తిరిగి ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తారు.గ్రామస్థులంతా ఐకమత్యంతో నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొంటారు. యువకులు, వృద్ధులు అనే తేడా లేకుండా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వరసిద్ధి వినాయకుడిని దర్శించుకునేందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఒకే వినాయకుడిని ప్రతిష్ఠించడం తమ గ్రామంలో ఏళ్లుగా కొనసాగుతున్న ఆనవాయితీ అని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఖజానా చెరువులో మొసలి సంచారం

## స్విమ్మింగ్ చేసే యువకుల్లో భయాందోళన



**నిర్మల్ బ్యూరో , సెప్టెంబర్ 16,( జనంసాక్షి )** పట్టణంలోని వెంకటాద్రిపేట ఖజానా చెరువులో మొసలి సంచరిస్తున్నట్లు స్థానికులు చెబుతుండటంతో సమీపంలోని వినాయక సాగర్ చెరువు పరిసర ప్రజల్లో ఆందోళన నెలకొంది. వెంకటాద్రిపేట చెరువుకు కొద్దిదూరంలోనే వినాయక సాగర్ ఉండటంతో మొసలి అటువైపు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు భయపడుతున్నారు.ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని..వినాయక సాగర్ చుట్టుపక్కల కాలనీలకు చెందిన పలువురు యువకులు ప్రతిరోజూ ఉదయం చెరువులో స్విమ్మింగ్ చేస్తుంటారు. మొసలి సంచారం గురించి తెలియడంతో వారు భయాందోళనకు గురవుతున్నారు. అయినప్పటికీ కొందరు యువకులు స్విమ్మింగ్ చేస్తున్నారని, ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని చెరువులోకి దిగాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు.నిమజ్జనానికి భక్తుల భయం..వినాయక సాగర్‌లోనే వినాయక విగ్రహాల నిమజ్జనం నిర్వహిస్తారు. సమీప చెరువులో మొసలి కనిపించిందన్న సమాచారంతో నిమజ్జనానికి వచ్చే భక్తుల్లోనూ భయాందోళన నెలకొంది. పెద్ద సంఖ్యలో భక్తులు, యువత నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనే నేపథ్యంలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.అధికారులు స్పందించాలిమొసలిని గుర్తించి సురక్షితంగా పట్టుకుని, వినాయక సాగర్ సహా పరిసర చెరువుల్లో ప్రజలకు ఎలాంటి ప్రమాదం లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. వినాయక నిమజ్జనం సమీపిస్తున్నందున అధికారులు వెంటనే స్పందించి తగిన భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సామాన్యుల నడ్డి విరిచేలా యూపిఐ చార్జీల భారం

## యూపిఐ చెల్లింపుల చార్జీలపై హనుమకొండలో సిపిఐ నిరసన




హనుమకొండ (ప్రతినిధి సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :సామాన్యుల నడ్డి విరిచేలా కేంద్ర ప్రభుత్వం యూపిఐ చెల్లింపులపై చార్జీల భారం మోపు చున్నదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. బుధవారం హనుమకొండ కాళోజీ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న యూపిఐ చెల్లింపులపై చార్జీలకు వ్యతిరేకంగా నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూపిఐ చెల్లింపులపై చార్జీల బాదుడు మానుకోవాలని, కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, సామాన్యులపై భారం మోపుతున్న బిజెపి ప్రభుత్వ వైఖరి నశించాలని ప్లకార్డులతో సిపిఐ కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో డిజిటల్ ఇండియా నినాదంతో అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ఇప్పుడు సామాన్య ప్రజలు, మధ్యతరగతి వర్గాలు, చిన్న వ్యాపారుల నడ్డి విరిచేలా యూపీఐ లావాదేవీలపై పరోక్షంగా ఛార్జీల భారాన్ని మోపేందుకు సిద్ధమైందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న మోదీ ప్రభుత్వం, తాజాగా రూ. 2,000 మించిన యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు వసూలు చేసేందుకు మార్గం సుగమం చేయడం అత్యంత దుర్మార్గం అని, రోజువారీ చిన్న వ్యాపారాలు, కిరాణా షాపుల్లో జరిగే లావాదేవీలపై ఈ నిబంధనలు తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఫోన్‌పే, ఆల్ఫాబెట్ యాజమాన్యంలోని గూగుల్ పే లు సంయుక్తంగా దాదాపు 80 శాతం యూపీఐ లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్నాయని,మోదీ ప్రభుత్వం ఇప్పటికే భారతదేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో సింహభాగాన్ని ఈ సంస్థలకు కట్టబెట్టిందని,ప్రజా డిజిటల్ మౌలిక సదుపాయాలను భారీగా వినియోగిస్తున్నందుకు, వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తున్న ఈ దిగ్గజ కార్పొరేషన్లతో రుసుములు చెల్లించేలా చేయాల్సింది పోయి, ప్రభుత్వం వ్యాపారులపై, వినియోగదారులపై భారం మోపాలని ఎంచుకుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తన మూర్ఖపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే, ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా నాయకులు ఎన్. అశోక్ స్టాలిన్, మునిగాల బిక్షపతి, ఏదునూరి వెంకట్రాజం, నేదునూరి రాజమౌళి, బత్తిని సదానందం, కండె నర్సయ్య, గుంటి రాజేందర్, యాళ్ల సంజయ్, అలకుంట యాకయ్య, నోముల కిషోర్, దొమ్మటి ప్రవీణ్, మదాసి యాకుబ్, పూజారి అమృతయ్య, కోడపాక బాబు, కంచర్ల కుమారస్వామి, శిరీష, రజిత తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్‌లో ఆర్టీఐ గ్రూప్ నూతన కమిటీ ఏర్పాటు

## సభ్యులకు ఐడీ కార్డులు, నియామక పత్రాల అందజేత



తాండూర్, సెప్టెంబర్ 16(జనం సాక్షి ) సమాచార హక్కు చట్టం జాతీయ చైర్మన్ చంటి ముద్దురాజ్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర కో-కన్వీనర్ గడప కృష్ణ ఆధ్వర్యంలో తాండూర్‌లో ఆర్టీఐ గ్రూప్ నూతన కమిటీని అధికారికంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులకు ఐడీ కార్డులు, నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆర్టీఐ గ్రూప్ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు ప్రభుత్వాల నుండి తమకు కావలసిన సమాచారాన్ని సులభంగా పొందేలా చైతన్యపరచడమే తమ కమిటీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. స్థానిక ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల హక్కులు, ప్రభుత్వ పథకాలు, అధికారుల జవాబుదారీతనంపై సమాజంలో విస్తృత అవగాహన పెంచేందుకు నూతన కమిటీ సభ్యులు అంకితభావంతో పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నస్పూర్ జనరల్ సెక్రటరీ తునికి శ్రీనివాస్ రాజు, మంచిర్యాల్ జనరల్ సెక్రటరీ పురేళ్ళ శ్రీనివాస్, మందమర్రి మండల అధ్యక్షుడు అలిశెట్టి నర్సయ్య తదితరుల ఆధ్వర్యంలో నూతన బాధ్యతలను స్వీకరించిన సభ్యులకు నియామక పత్రాలు, ఐడీ కార్డులు అందజేసి అభినందనలు తెలిపారు.తాండూర్ మండల నూతన కమిటీ వివరాలు:మంచిర్యాల జిల్లా కో-ఆర్డినేటర్: పార్వతి అజయ్ తాండూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్: రాంపెల్లి చంద్రశేఖర్ మండల అధ్యక్షుడు: చింతల సంతోష్ మండల డిప్యూటీ ప్రెసిడెంట్: తోగరి సతీష్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని, నియోజకవర్గ, మండల ప్రజల సమస్యలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సమాచార హక్కు చట్టంపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తామని స్పష్టం చేశారు.

# ప్రపంచ ఓజోన్ పొర దినోత్సవం అటవీ అధికారులు అవగాహన

సారంగాపూర్, సెప్టెంబర్ 16(జనం సాక్షి) ఓజోన్ పొర దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఆలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఓజోన్ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ రామకృష్ణారావు, అటవీ క్షేత్ర అధికారి, నిర్మల్ హాజరై విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణలో ఓజోన్ పొర ప్రాముఖ్యతను వివరించారు. ఓజోన్ పొర భూమికి రక్షణ కవచంలా, రక్షక గొడుగులా పనిచేస్తూ సూర్యుడి నుంచి వచ్చే హానికరమైన అతినీలలోహిత కిరణాల నుంచి జీవరాశులను కాపాడుతుందని తెలిపారు. ఓజోన్ పొరను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం మహమ్మద్ నజీర్ ఖాన్, ఉప అటవీ క్షేత్ర అధికారి, సారంగాపూర్ విద్యార్థులతో "ఓజోన్ పరిరక్షణ ప్రతిజ్ఞ" చేయించారు. ఈ కార్యక్రమంలో చంద్ర నాగకాంత్, ప్రధానోపాధ్యాయులు, మహమ్మద్ నజీర్ ఖాన్ డి వై ఆర్ ఓ, సంధ్య, సంతోష్, వెన్నెల, సుజాత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లు పంపిణీ




సారంగాపూర్, సెప్టెంబర్ 16(జనం సాక్షి) పాఠశాల విద్యార్థుల ప్రయోజనార్థం అడెల్లి గ్రామ సర్పంచ్ దండు సాయన్న పిల్లలకు సివిల్ యూనిఫామ్‌లను అందజేశారు. గత జూన్ మాసంలోనే పాఠశాలలో బోధన సులువుగా సాగేందుకు గాను సొంత ఖర్చులతో ఒక విద్యా వాలంటీర్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులను ఉత్తమ విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి శ్రమిస్తాం" అని తెలిపారు. సర్పంచ్ ఉదారతకు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జ్ఞానేశ్వర్ పంచాయతీ కార్యదర్శి రజిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవన్ కుమార్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వర్ణ ప్రాజెక్టు భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

## ఎమ్మార్వో విజయ కాంతారావు



సారంగాపూర్, సెప్టెంబర్ 16(జనం సాక్షి) సారంగాపూర్ మండలంలోని స్వర్ణ గ్రామాన్ని ఆనుకుని ఉన్న స్వర్ణ ప్రాజెక్టు విలువైన భూములు కొంతమంది కబ్జా చేశారంటూ ఫిర్యాదు రావడంతో రెవెన్యూ అధికారులు ఎమ్మార్వో సమక్షంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ ఆస్తిగా ఉన్న ఈ భూములపై ఆక్రమణ ఆరోపణలు రావడం స్థానికంగా ఆందోళనకు కారణమైంది. అధికారులు వచ్చి పరిశీలించి వెళ్లిపోవడమేనా లేక కబ్జా నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుని భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తేవడం జరుగుతుంది కోట్ల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లకుండా హద్దులు నిర్ధారించి రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు. స్వర్ణ ప్రాజెక్టు భూముల పరిరక్షణపై అధికారులు ఇకనైనా కఠిన చర్యలు తీసుకుంటారా అన్నది వేచి చూడాలి.

# నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

- గంజాయిపై ఉక్కుపాదం
- రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా

రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 16(జనంసాక్షి):




నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రామగుండం సి.పి. అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ ను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మందమర్రి సి.ఐ. పర్శరమేష్, పట్టణ ఎస్సైజాడి శ్రీధర్ కమిషనర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్టేషన్ లో పొందుపరిచిన పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న రామకృష్ణాపూర్‌లో ప్రత్యేక రక్షణ ఏర్పాట్లపై పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సమస్యలను త్వరగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారి భద్రత, మహిళల భద్రత, శాంతి భద్రతలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా గంజాయిపై ఉక్కు పాదం మోపుతున్నామని, యువత వ్యసనాలకు బానిసలు కాకుండా సరైన మార్గంలో నడుచుకోవాలని సూచించారు. నేరాల నియంత్రణలో ఆర్కేపి పోలీసులు చూపుతున్న ప్రత్యేక చొరవను ఆయన అభినందించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.

# వెంకటాపూర్ పీహెచ్‌సీ పరిధిలో ఆరోగ్య శాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలు

## ఆరోగ్య కార్యక్రమాల అమలుపై రికార్డుల పరిశీలన



**వెంకటాపూర్(రామప్ప), సెప్టెంబర్ 16(జనం సాక్షి):**–మండలంలోని వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) స్థానిక వైద్యాధికారి,జిల్లా మాతా సంరక్షణ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ చీర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో పెద్దాపూర్ లక్ష్మీదేవిపేట,జవహర్‌నగర్ ఉప కేంద్రాలను జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రంజిత్‌తో కలిసి సందర్శించి పలు కీలక సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.ముందుగా పెద్దాపూర్ ఉప కేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ చీర్ల శ్రీకాంత్, వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై అక్కడి ఆరోగ్య కార్యకర్తలను, ఆశా కార్యకర్తలను అడిగి తెలుసుకుంటూ ,సంబంధిత రికార్డులు, రిపోర్టులను పరిశీలించారు.అనంతరం పెద్దాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించిన డాక్టర్ చీర్ల శ్రీకాంత్ 9,10వ తరగతి బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. బాలికల ఆరోగ్య పరిరక్షణలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రాధాన్యతను వివరించి, దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులకు సరియైన అవగాహన కల్పించవలసిందిగా ఆరోగ్య సిబ్బందికి సూచనలు చేశారు.అనంతరం జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రంజిత్ మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్‌ను పూర్తి చేయాలని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలను ఆదేశించారు.గ్రామంలో సీజనల్ వ్యాధులు, కీటక జనిత వ్యాధుల నివారణలో భాగంగా వైద్యాధికారులు పలు గృహాలను సందర్శించి నీటి నిల్వ స్థితిగతులు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఆశా కార్యకర్తలు ప్రతిరోజు సర్వే నిర్వహిస్తూ గ్రామంలో కీటక జనిత వ్యాధుల నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం లక్ష్మీదేవిపేట, జవహర్‌నగర్ ఉప కేంద్రాలను సందర్శించిన అధికారులు, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తతో ఉండాలని, అసంక్రమిత వ్యాధుల నిర్మూలన కార్యక్రమంలో 100% స్క్రీనింగ్‌ను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ పీహెచ్‌సీ సామాజిక ఆరోగ్య అధికారి మాడిశెట్టి శ్రీనివాస్, పెద్దాపూర్ ఉప కేంద్ర ఆరోగ్య కార్యకర్త నిరోష, పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్ రెడ్డి, కవిత,లక్ష్మీదేవిపేట ఉపకేంద్ర ఎంఎల్హెచ్పి నవీన్, ఆరోగ్య కార్యకర్త వజ్రమ్మ, జవహర్‌నగర్ పల్లెదవ ఖానా వైద్యాధికారి డాక్టర్ సంఘమిత్ర, ఆరోగ్య కార్యకర్త స్వర్ణలత తదితరులతో పాటు ఉప కేంద్రాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా పై చర్యలు తీసుకోవాలి

## తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



**మల్హర్, సెప్టెంబర్ 16(జనం సాక్షి)** మండల కేంద్రమైన తాడిచెర్ల శివారు మానేరు ప్రాంతం నుంచి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు మల్హర్ మండల తహసీల్దార్ కె రవి కుమార్ కు బుధవారం వినతిపత్రం అందజేశారు.తాడిచెర్ల శివారు మానేరు నుంచి రాత్రింబవళ్లు డోజర్ల సహాయంతో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తవ్వి తరలిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇసుక తవ్వకాలు, రవాణాను వెంటనే అడ్డుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.మానేరు ప్రాంతంలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాను అడ్డుకునేందుకు అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇసుక అక్రమ రవాణాపై అధికారులు చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాడిచెర్ల గ్రామశాఖ అధ్యక్షుడు అన్నమనేని మధుసూదన్‌రావు, వార్డు సభ్యులు మేనం సంగీత–రాకేష్, కామ బాపు, బీఆర్ఎస్ యువ నాయకుడు తిక్క వినయ్, యువజన ప్రధాన కార్యదర్శి నారమల్ల నవీన్, సుంకరి సాయి, బుర్ర రాజు, శేనం నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశం వాయిదా వేసినా ఎంపీడీవో

## లికిత పూర్వకంగా ముందస్తు సమాచారం తెలపనందుకే హాజరు కాలేకపోయాం



**నడి కూడ సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** నడికుడ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ కుమార్ అధ్యక్షతన మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్ రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం మండల సమన్వయ సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి 15 గ్రామాల ప్రథమ పౌరులు అన్ని శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉండగా 15 గ్రామాల సర్పంచులు గై హాజరు కావడం జరిగింది సర్పంచులు హాజరు కానందున ఫోరం లేనందున మండల సమన్వయ సమీక్ష సమావేశం వాయిదా వేయడం జరిగిందని ఎంపీడీవో రామకృష్ణ పత్రికా ముఖంగా తెలిపారు. అనంతరం సర్పంచ్ల ఫోరం మాట్లాడుతూ మండల పరిషత్ అధికారులు అధికారికంగా లిఖితపూర్వకంగా గ్రామ ప్రథమ పౌరులకు సమాచారం తెలుపకపోయేసరికి హాజరు కాలేకపోయామని తెలియజేశారు అదేవిధంగా సర్వసభ్య సమావేశంలో గ్రామాల సమస్యలు అధికారులకు తెలియజేస్తాం అనుకుంటే అన్ని శాఖల అధికారులు హాజరు కాకపోవడం వలన తెలుపలేకపోతున్నామని ఈసారి సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు వచ్చేలా మండల అధికారులు చొరవ తీసుకోవాలని తెలియజేశారు.

# ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

## జిల్లా పశుగణాభివృద్ధి శాఖ అధికారి



**నేరడిగోండ సెప్టెంబర్15(జనంసాక్షి):**రైతులకు మెరుగైన పశు వైద్య సేవలు అందించాలని పశుగణాభివృద్ధి శాఖ అధికారి డాక్టర్ దూద్ రాం రాథోడ్ అన్నారు. బుధవారం రోజున ఆయన మండల ప్రాథమిక పశు వైద్య కేంద్రం నేరడిగొండతో పాటు ప్రాథమిక పశువైద్య కేంద్రం వాంకిడి,వడూర్ గోపాలమిత్ర సెంటర్ను ఆకస్మికంగా తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా వారు పశు వైద్య సేవల నిర్వహణ,రికార్డుల నిర్వహణ,సిబ్బంది విధులు,రైతులకు మెరుగైన పశు వైద్య సేవలు అందించే అంశాలపై పశు వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ జీవన్ రాథోడ్,వాంకిడి ప్రాథమిక పశు వైద్య కేంద్రం పశువైద్యాధికారి డాక్టర్ గోవింద్ నాయక్ తో పాటు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చెరువులను నింపి రైతులను ఆదుకోండి

## వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి



**బచ్చన్నపేట సెప్టెంబర్ 14 ( జనం సాక్షి):** బచ్చన్నపేట మండలంలోని అన్ని గ్రామాల చెరువులను నింపి రైతులను ఆదుకోవాలని బి ఆర్ ఎస్ బచ్చన్నపేట మండల యూత్ మాజీ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత ఎలోని ప్రభావం తో రాష్ట్రం లో వర్ష పాత చాలా తక్కువ నమోదు అవ్వడం కాలం ను దృష్టిలో పెట్టుకొని రైతులు కూడా అతి తక్కువ పంటలు వేయడం జరిగిందని గత కేసీఆర్ ప్రభుత్వం లో 18 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయడం మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సహకారం తో ప్రతి సంవత్సరం 7 సంవత్సరాల పాటు చెరువులు నింపి రైతుల గోస పట్టించుకున్నారని అన్నారు. నేడు విద్యుత్ వినియోగం తక్కువ గా ఉన్న 9 గంటలే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో వస్తుంది అందులో మద్యలో ఒక్క గంట పోతుంది వేసిన పంటలకు విద్యుత్ సరఫరా అందక నీలులేక రైతులు అరిగోస పడుతున్నారని కన్నబోయినగూడెం డ్యామ్ లో నిండుగా నీరు ఉన్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బచ్చన్నపేట మండలం లోని ఒక్క చెరువు కూడా నింపడానికి పూనుకోవడం లేదని ఎద్దేవా చేశారు. మండల రైతులంతా ఒక్కటై పరిష్కారం కోసం హాలోచన చేయాలి అని ఆయన రైతులను కోరారు. ఈ ప్రభుత్వం నీళ్ల విషయం లో మొద్దు నిద్ర వీడాలి రైతుకు నాణ్యమైన విద్యుత్ నీరు అందించాలి అని డిమాండ్ చేశారు. రాజకీయాల కోసం కాకుండా రైతులకోసం పార్టీలకతీతంగా పోరాటం చేద్దామని అన్నారు

# పెద్దతూండ్ల సర్పంచిని సన్మానించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మల్హర్, సెప్టెంబర్ 16(జనంసాక్షి)** మల్హర్‌రావు మండలానికి చెందిన సర్పంచ్ బండారి నర్సింగం ను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ బుధవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు.మొట్టమొదటిసారిగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసీఎస్ మంథనికి విచ్చేసిన సందర్భంగా పెద్దతుండ్ల సర్పంచ్ బండారి నర్సింగము ను కొత్త శ్రీనివాస్ శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సర్పంచులు తమ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ కిషన్ రెడ్డి, వార్డు మెంబర్ కన్నూరి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓజోన్ పొర పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన




**నిర్మల్, సెప్టెంబరు 16 (జనంసాక్షి):**జన విజ్ఞాన వేదిక నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ పొర దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మాలవత్ బిక్షపతి నాయక్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుచిత్ర ముఖ్య అతిథిగా పాల్గొని ఓజోన్ పొర ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. సీనియర్ సైన్స్ ఉపాధ్యాయుడు శివలింగయ్య మాట్లాడుతూ ఓజోన్ పొర దెబ్బతింటే భూమిపై జీవరాశులకు కలిగే నష్టాలను వివరించారు. అనంతరం బిక్షపతి నాయక్ శివలింగయ్యకు మొక్కను బహూకరించారు. కార్యక్రమంలో జేవీవీ కార్యకర్తలు లక్ష్మీపతి, సాదిక్, షమీ, మమత, రమేష్, నరసింహస్వామి, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆధునిక రుగ్మతలకు చిరుధాన్యాలే ఔషధం: కలెక్టర్ రాజర్షిషా

- 'ఆదివాసీ ఆహార వైభవం
- ఆదివాసీల సాంప్రదాయ ఆహార అలవాట్లు ఆరోగ్యానికి నిజమైన రక్ష
- గ్రామస్తులతో కలిసి సహపంక్తి భోజనం చేసి, మొక్కను నాటారు



**సిరికొండ 17:** ఆదివాసీల సాంప్రదాయ ఆహార అలవాట్లు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులే సమాజ ఆరోగ్యానికి నిజమైన రక్ష అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. సిరికొండ మండలం నారాయణపూర్ గ్రామంలో ఆర్‌పీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆదివాసీ ఆహార వైభవం' సదస్సు కార్యక్రమనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ.. ఆదివాసీల సాంప్రదాయ ఆహార అలవాట్లు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులే సమాజ ఆరోగ్యానికి నిజమైన రక్ష అని, నేటి ఆధునిక జీవనశైలిలో తలెత్తుతున్న పలు అనారోగ్య సమస్యలను అధిగమించాలంటే మళ్లీ సంప్రదాయ ఆహార విధానాల వైపు మళ్లక తప్పదని అన్నారు. మన పూర్వీకులు అందించిన సహజసిద్ధమైన ఆహార ధాన్యాలు, చిరుధాన్యాల వినియోగంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. సుస్థిర భవిష్యత్తు కోసం పర్యావరణహిత సేంద్రీయ సాగును, మిల్లెట్ల ఉత్పత్తిని పెద్దఎత్తున ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీల విలక్షణ జీవన సంస్కృతిని, బలవర్ధక ఆహారాన్ని బాహ్య ప్రపంచానికి పరిచయం చేస్తూ, గిరిజనుల ఆర్థిక పురోభివృద్ధికి కృషి చేస్తున్న ఆర్‌పీజీ ఫౌండేషన్ బృందాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మహిళలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అరికట్టేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఫుడ్ ఫెస్టివల్' స్టాల్ లను కలెక్టర్ సందర్శించి, స్థానిక చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలతో రూపొందించిన పోషకాలతో కూడిన వంటకాల వివరాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ గ్రామస్తులతో కలిసి సహపంక్తి భోజనం చేసి, మొక్కను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, ఉద్యానవన శాఖ అధికారి సందీప్ కుమార్, ఆర్‌పీజీ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీకర్‌రెడ్డి, తెలంగాణ ప్రోగ్రామ్ అధికారి జి.రవికుమార్, సర్పంచ్ విమలాబాయి, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పరిసర గ్రామాల రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో సౌర విద్యుత్ ప్లాంట్ ప్రారంభం

### పవర్ జనరేటర్ 1 మెగావాట్ పీఎం కుసుమ్ సౌర విద్యుత్ చార్జింగ్ ప్లాంట్



**ఆత్మకూరు, సెప్టెంబర్ 16 (జనం సాక్షి):** ఆత్మకూర్‌లో పవర్ జనరేటర్ తాటిపర్తి జితేందర్ రావు ఆహ్వానం మేరకు 1మెగావాట్ పీఎం కుసుమ్ సౌర విద్యుత్ ప్లాంట్ ఛార్జింగ్ఆత్మకూర్ సెక్షన్ పరిధిలోని ఆత్మకూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన 1 మెగావాట్ పీఎం కుసుమ్ సౌర విద్యుత్ ప్లాంట్‌ను చీఫ్ ఇంజనీర్ కాసిడి గౌతమ్ రెడ్డి, హన్మకొండ సూపరిండెంట్ ఇంజనీర్ సౌమ్యా నాయక్ , పరకాల ఆర్డీవో డీఎస్ వెంకన్నతో కలిసి విజయవంతంగా ప్రారంభించారు. పీఎం కుసుమ్ పథకం ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించడంతో పాటు, రైతులకు పగటిపూట నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని ఎస్ ఈ తెలిపారు. పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంపొందించడం ద్వారా విద్యుత్ రంగంలో స్థిరమైన అభివృద్ధికి ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ డీఈ మల్లికార్జున్ డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు,ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి ఏఈ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

### జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 16 ( జనం సాక్షి):** స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని జల్లి గ్రామ సర్పంచ్ సర్పంచ్ యాట సుధాకర్ అన్నారు. బుధవారం మండలంలోని జల్లి గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ రేషన్ కార్డులను గ్రామంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మెరుగు బాబు, వార్డు సభ్యులు అంబాల బిక్షపతి, గిర్దావర్ మమత, జల్లి పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, జిపిఓ నరసింహస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి సురేష్, మెరుగు సంపత్, కొర్ర మోహన్, చీకటి నందు, తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో**

మండలంలోని జల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బాదావత్ బాలు నాయక్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామస్తులు ఉపయోగించుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను మంజూరు చేసి పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపిఓ నరసింహస్వామి, అమీనాబాద్ సొసైటీ డైరెక్టర్ అంబాల రవి, ఇండ్ల సునీల్, జక్క వెంకన్న, బాదావత్ రాజు, మెండె విజేందర్, కొర్ర శివ, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**చిట్యాల, సెప్టెంబర్ 16(జనం సాక్షి ):**గ్రామానికి చెందిన సకినాల సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, బుధవారం నిర్వహించిన మృతుడి దశదినకర్మ సందర్భంగా ఆయన కుటుంబాన్ని గ్రామ పంచాయతీ పాలకవర్గం పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కైలాపూర్ గ్రామ సర్పంచ్ కొదారి ఓదెలు, ఉప సర్పంచ్ చింతలక్ష్మీ సదానందం, వార్డు సభ్యులు చింతల రాజా మొగిలి, వేముల మమత–హరీష్, తాత సమ్మక్క, ధనవేణి రమేష్, జెట్టి రమేష్ తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులు దుస్తులను సద్వినియోగం చేసుకోవాలి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 16 ( జనం సాక్షి):** విద్యార్థులు దుస్తులను సద్వినియోగం చేసుకోవాలని నాయక్ పోడు కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మెర సతీష్ అన్నారు. మండలంలోని నాయక్ పోడు కాలనీ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.విద్యార్థులు దుస్తులను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణను అలవర్చుకోవాలన్నారు. చదువుతోపాటు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జాటోతు పద్మ, స్థానిక మహిళా సమాఖ్య సభ్యులు స్వరూప, శివ, పార్వతి, కల్పన, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గడ్డం వినోద్ జన్మదిన వేడుకలు



**కాసిపేట సెప్టెంబర్ 16 (జనం సాక్షి )** కాసిపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు పన్నాల మహేష్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నాయకత్వంలో బెల్లంపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎమ్మెల్యే నాయకత్వంలో పార్టీ బలోపేతం చెందుతుందన్నారు. నాయకులు నస్పూరి నర్సింగం, నామసాని రాజు, ఉప సర్పంచులు బురుగుపల్లి రమేష్, సందీప్, మద్ది వేణి వేణు, ఆడే జంగు, మెరుగు శ్రీనివాస్, దుర్గం రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నాటి వారసత్వ స్ఫూర్తిని కొనసాగిద్దాం

### ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 16 ( జనం సాక్షి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నాటి వారసత్వ స్ఫూర్తిని కొనసాగిద్దామని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న అన్నారు. బుధవారం మండలంలోని పాపయ్యపేట గ్రామంలో చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నాయకుల చిత్రపటానికి పూలమాల వేసి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నాటి పోరాట ఘట్టాలను గుర్తు చేసుకుంటూ స్మరించుకున్నారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1946 సెప్టెంబర్ 11 నుండి 1951 అక్టోబర్ 21 వరకు కొనసాగిందన్నారు. నాటి నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య, భీమిరెడ్డి నరసింహారెడ్డి (బి ఎన్), మద్ది కాయల ఓంకార్, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, మగ్గం మొహినుద్దీన్, సుద్దాల హనుమంతు, చాకలి ఐలమ్మ, మద్ది కాయల లక్ష్మక్క, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలమ్మ, ఎస్ వి కే ప్రసాద్, ఎస్ సుగుణమ్మ లాంటి యోధులు కవులు, రచయితలు కళాకారులు నేతృత్వం వహించి నాటి మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపించినారన్నారు. దొడ్డి కొమురయ్య, షేక్ బందంగి, బండి యాదగిరి లాంటి అనేకమంది వీరోచిత పోరాటంలో ప్రాణాలను ఎదురొడ్డి బలైనారని ఇంతటి ఈ పోరాట చరిత్రకు నేటి అవకాశవాద రాజకీయాలతో మతం రంగు మారుస్తూ వస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపి లాంటి వారికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న చరిత్ర లేదన్నారు. వీరికి ఈ పోరాటం గురించి మాట్లాడే కనీస అర్హత లేదని ఈ సాయిధ పోరాట చరిత్ర కూడా కమ్యూనిస్టు పార్టీ చరిత్రనే కాబట్టి ప్రజలు వాస్తవాలను గ్రహించాలని వాస్తవ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విప్లవ వీరులకు వారి త్యాగాలకు ఘనమైన నివాళులు అర్పించాలని ఈ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. నాటి పోరాట ఘట్టాలను భావితరాలకు మరింత చేరువలోకి తేవాలి అంటే ప్రభుత్వం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఘట్టాలను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్, మండల నాయకులు పెరమండ్ల ఎల్లగౌడ్, మొర్రి శ్రీనివాస్, ఎండి. గోరెమియ , విద్యార్థి సంఘ నాయకులు పెరుక వంశీ, తిక్క ప్రకాష్ జన్ను హరిబాబు, గ్రామ నాయకులు మెతుకుపెల్లి రాజిరెడ్డి, బుడిగె నాగయ్య, కన్నం శోభ, తిక్క యాకయ్య, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించింది సిపిఐనే

### సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి



**తొర్రూరు, సెప్టెంబర్ 16 (జనం సాక్షి):**నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడంలో వేలాది మందిని బలి ఇచ్చి పోరాటం సలిపిన ఘనత సిపిఐదే అని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి తెలిపారు నేడు తొర్రూర్ మండలంలోని వెంకటాపురం లోని మొగుళ్ల మల్లయ్య, హరిపిరాలలో వల్లపు కొమురెల్లి, తొర్రూరు పట్టణంలో మన్నూరు వెంకటయ్య, అమ్మపురంలో తమ్మెర వెంకట్ రామ్ నరసయ్య, పబ్బోజు వీరభద్రయ్య, గూడేల్లి ఎల్లయ్య, జలగం సోమయ్య,తంగిరాల ప్రసాదరావు, గాదరబోయిన కొమురయ్య, బొల్లం వెంకయ్య ,పంజాల రామస్వామి,కొత్తూరు నరసయ్య, దొంక రాములు మూడు రాంరెడ్డి, గుంటుక ఐలయ్య, కొలిపాక సోమన్న వారి స్తూపాలకు పూలమాల వేసి మరియు వారి యొక్క కుటుంబాలను సన్మానించుకోవడం జరిగింది. అనంతరం బి విజయ సారథి మాట్లాడుతూ 4000 మందిని బలి ఇచ్చి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించిన నిజమైన వారసులు సిపిఐ శ్రేణులే అన్నారు తెలంగాణ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశంలో చేర్చాలని డిమాండ్ చేశారు బిజెపి తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందువుల ముస్లింల గొడవలెక్క సృష్టిస్తుందన్నారు తెలంగాణ సాయుధ పోరాటానికి బిజెపికి సంబంధం లేదు అన్నారు ఈ తొర్రూరు ప్రాంతంలో వందలాదిమంది ఉద్యమంలో పాల్గొని మరణించారని తెలిపారు కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓమా బిక్షపతి, సిపిఐ తొర్రూర్ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శిలు గణపురం లక్ష్మణ్,పేరబోయిన కిరణ్ కుమార్ శాఖ కార్యదర్శి బూరుగు యాదగిరి, వల్లపు వెంకన్న,పట్టణ కార్యదర్శి ముద్దరబోయిన వెంకన్న, నాయకులు వార్డు సభ్యులు యాకయ్య, కోటగిరి యాకాంతం, కృష్ణ, బొల్లు శీను, మంగళ పెల్లి బిక్షపతి, కిషన్, పంజాల పాపయ్య, నక్కిరెడ్డి సమ్మిరెడ్డి, యాకయ్య, వెంకన్న, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 16(జనంసాక్షి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను భావితరాలకు అందించేలా పాఠ్యాంశాల్లో చేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా రామకృష్ణాపూర్ సూపర్‌బజార్‌లో ఏఐటీయూసీ నూతన కార్యాలయాన్ని రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ప్రారంభించారు. అనంతరం యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీతా రామయ్య, రామడుగు లక్ష్మణ్ లు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా వేలాది మంది రైతులు, కూలీలు, మహిళలు, సామాన్య ప్రజలు సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో మహత్తర అధ్యాయమన్నారు. రైతులకు భూమి, వెట్టిచాకిరీ నిర్మూలన, సామాజిక న్యాయం కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన ఈ పోరాటంలో అనేక మంది ప్రాణత్యాగాలు చేశారని తెలిపారు. చారిత్రక పోరాటాన్ని నేటి తరానికి తెలియకుండా చేయడం చరిత్రను వక్రీకరించడమేనని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను తమ చరిత్రగా బీజేపీ ప్రచారం చేసుకోవడంపై ఆయన విమర్శలు చేశారు. ఆ పోరాటంలో బీజేపీ పాత్ర ఏమిటో, పోరాడిన తమ వీరులు ఎవరో ప్రజలకు ఆ పార్టీ నాయకులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని, రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారుకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య, బీమనాదుని సుదర్శన్, మిట్టపల్లి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు మామిడి గోపి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎండీ అక్బర్ అలీ, మందమర్రి బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఏఐటీయూసీ నాయకులు రమణ, హరి, మండల్ శ్రీనివాస్, కౌన్సిలర్లు కొడగాని సాంబయ్య, మద్దెల శంకర్, మాదాసు శంకర్, ఎండీ షాకీర్, గజ్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామ్ కిషన్ రెడ్డి పరామర్శ



**సారంగాపూర్ సెప్టెంబర్ 16(జనంసాక్షి):**మండల కేంద్రంలో ఇటీవల మైపాల్ జగదీశ్వర్ టీచర్ భార్య లక్ష్మీ మరణించడం జరిగినది ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ రామ్ కిషన్ రెడ్డి బుధవారం పరామర్శించినారు. వీరి వెంట. దేవి శంకర్ మండల పార్టీ కన్వీనర్. మహేష్ రెడ్డి నిర్మల్ మండల పార్టీ కన్వీనర్. తిరుపతి కృష్ణారెడ్డి లక్ష్మణ చందా మండల పార్టీ కన్వీనర్. లక్ష్మీనారాయణ గౌడ్ ఇప్ప మధుకర్ రెడ్డి దత్తురాం లక్ష్మణ్. ధనుంజయ్ వెంకట్ బోసాని భోజన్న చాట్ల చిన్నయ్య గడ్డల చిన్నయ్య చిన్నోల్ల నరసయ్య శ్రీధర్ చంద్రశేఖర్ గుద్దేటి. శ్రీధర్ యాకర్పల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌పీజీ సేవల సిబ్బందికి జీఎం అభినందనలు



**రామకృష్ణాపూర్,సెప్టెంబర్ 16(జనంసాక్షి):**సింగరేణి సూపర్‌బజార్ ద్వారా ఇండియన్ ఆయిల్ ఎల్‌పీజీ సేవలను సమర్థవంతంగా, పారదర్శకంగా అందిస్తున్న సిబ్బందిని మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ అభినందించారు. బుధవారం జీఎం కార్యాలయంలో సూపర్‌బజార్ డివిజనల్ మేనేజర్ పాలకుర్తి రాజుతో పాటు సిబ్బందిని ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఎల్‌పీజీ సేవలను నాణ్యతతో అందిస్తున్నందుకు ఇండియన్ ఆయిల్ ఎల్‌పీజీ కార్పొరేట్ హెడ్ ఆఫీస్ (హైదరాబాద్) నుంచి డివిజనల్ మేనేజర్ పాలకుర్తి రాజును ప్రత్యేకంగా సత్కరించి అభినందించినట్లు తెలిపారు. రామకృష్ణాపూర్, బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ ప్రాంతాల్లో వినియోగదారులకు మెరుగైన ఎల్‌పీజీ సేవలు అందిస్తూ వారి నమ్మకాన్ని సిబ్బంది చూరగొన్నారని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) సి. హెచ్. అశోక్, సూపర్‌బజార్ బ్రాంచ్ మేనేజర్ సుదర్శన్, కో–ఆర్డినేటర్ భూపతి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణంలోని పరికరాలు ధ్వంసం

### పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 16( జనం సాక్షి):** తెలంగాణ క్రీడా ప్రాంగణంలోని పరికరాలను ధ్వంసం చేసిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. మండలంలోని ఖాదర్ పేట గ్రామ శివారులోని క్రీస్తు నగర్ సమీపంలో 2022– 23వ సంవత్సరంలో సర్వేనెంబర్ 835 లో 1.10 ఎకరాల భూమిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి అందులో క్రీడా ప్రాంగణం బోర్డు, గ్రామంలోని యువత ఆడుకోవడానికి క్రీడా పరికరాలను అమర్చారు. సింగారపు స్టీఫెన్ అనే వ్యక్తి గత నాలుగు రోజుల క్రితం ఎవరి అనుమతి లేకుండా క్రీడా ప్రాంగణ భూమిని ట్రాక్టర్ తో అక్రమంగా దున్నించి క్రీడా ప్రాంగణంలోని బోర్డు, క్రీడా పరికరాలను మొత్తం ధ్వంసం చేశాడు. సుమారు రూ. 4 లక్షల నష్టం వాటిల్లిందని అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఖాదర్ పేట గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్, పంచాయతీ కార్యదర్శి పిన్నింటి భరత్ లు బుధవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఐజేయూ డివిజన్ జాయింట్ సెక్రటరీగా పెరుమాండ్ల శ్రీనివాస్‌కి ఘన సన్మానం



**ఆత్మకూర్, సెప్టెంబర్ 16 (జనం సాక్షి):** ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) పరకాల డివిజన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన ఆత్మకూర్ మండల రిపోర్టర్ పెరుమాండ్ల శ్రీనివాస్‌కు ఘన సన్మానం లభించింది. ఈ సందర్భంగా వార్త దినపత్రిక రిపోర్టర్ అర్షం మధు శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారి హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఐజేయూ పరకాల డివిజన్ జాయింట్ సెక్రటరీగా శ్రీనివాస్ ఎన్నిక కావడం పట్ల జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

**బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తా**

సన్మానానికి స్పందించిన శ్రీనివాస్ మాట్లాడుతూ తనను సన్మానించి అభినందించిన వార్త రిపోర్టర్ మధుకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం కోసం తన వంతు బాధ్యతగా పనిచేస్తానని తెలిపారు. జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యలు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై సంఘం తరఫున నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రిపోర్టర్ ఓదెల రవితేజ, కాంగ్రెస్ నాయకులు అర్షం పరమయ్య, రమేష్, తదితరులు పాల్గొని శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సీఐకు కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు




**దేవరుప్పుల, సెప్టెంబర్ 16 (జనం సాక్షి):** నూతనంగా పాలకుర్తి సీఐగా బాధ్యతలు స్వీకరించిన భరత్ సుమన్ను దేవరుప్పుల పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు సీఐ భరత్ సుమన్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ఊర సృజన్ కుమార్, అధ్యక్షుడు కొంగరి ఉమేష్, రామరాజుపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పునూతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిషేదిత గుట్కా పాకెట్స్ కోర్టులో కాల్చివేత



**నర్సంపేట 16,( జనం సాక్షి)** నర్సంపేట కోర్ట్ ఆవరణలో కాల్చివేత నర్సంపేట మండల పరిధి ప్రధాన రహదారి అంబేద్కర్ సెంటర్ లో నిషేదిత గుట్కా అమ్ముతున్న తగు నిజమైన సమాచారంతో నర్సంపేట టౌన్ ఎస్ హెచ్ ఓ.శ్రీనివాస్ సబ్ ఇన్స్పెక్టర్ గడ్డమీది. అరుణ్ కుమార్ పీసీ.నామాల కిషోర్, సారంగపాని, సంతోష్ పెట్రోలింగ్ చేసి నిషేదిత అంబర్, ఆనార్, ఆర్ఆర్, జెకే, ఇతర పోగాకు గుట్కా పాకెట్స్ నిందితుల వద్ద పట్టుకొని కేసులు నమోదు చేసిన అట్టి క్రైం నెంబర్స్,378/26,రు. 5000/-రు.360/2026, రు. 25240/- క్రై.నెంబర్.321/26 రు.2000/-, క్రైమ్ నెంబర్ 320/26 రు.2010/- క్రైమ్.నెంబర్ 255/26.రు. 7010/- మొత్తం రు.41,260/- విలువ గల పొగాకు నిషేదిత ఎంటర్ప్రైసెస్ షాప్, పాన్ షాపుల్లో లో విక్రయిస్తున్న నిందితులను నర్సంపేట స్పెషల్ సెకండ్ క్లాస్ కోర్ట్ మెజిస్ట్రేట్ గౌరవ దాస్యం. రంగనాథస్వామి . ముందు హాజరు పరచగా నిందితులు నేరం ఒప్పుకున్న క్రమంతో అపరాధ రుసుము చెల్లించి మళ్ళీ తప్పులు చేస్తే కోర్ట్ వేసే శిక్ష కు బాధ్యులవుతారని ఈ సందర్బంగా నేరాలకి, ఇతర బెట్టింగ్లకి యువత దూరంగా ఉండాలని పోలిస్ శాఖ ఒక ప్రకటనలో హెచ్చరిక చేశారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 16, (జనంసాక్షి)** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద బుధవారం గణేష్ నవరాత్రుల సందర్భంగా జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు 436వ సారి జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతల సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, కోశాధికారి కోడిపెల్లి గిరిప్రసాద్, ఉపాధ్యక్షుడు కందుల రాజన్న, సహాయ కార్యదర్శులు పెద్ది వినయ్ కుమార్, పనాస వెంకటేష్, కార్యవర్గ సభ్యులు దోలి సుకుమార్, బిమిని కనకయ్య గౌడ్, నిచ్చకోల గురుస్వామి, చిలుముల సాయికృష్ణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషకాహార వారోత్సవాలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 16 ( జనం సాక్షి ):** మండలంలోని గొల్లభామ తండా, అడ్డబాట తండా అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం పోషణ మాసం కార్యక్రమాన్ని పురస్కరించుకొని తల్లిపాల ప్రాముఖ్యత, పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. అలాగే అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుగుణ, సునీత, కమల, ఆయాలు భద్రమ్మ, హంసిలి, ఆశా కార్యకర్త శ్యామిలి, బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వరుణ్

- అండర్ 16, 14 విభాగాల్లో నాలుగు, ఐదవ స్థానాలు కైవసం
- రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన విద్యార్థికి పలువురి అభినందనలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 16 ( జనం సాక్షి):** రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీల్లో చెన్నారావుపేట జిల్లా పరిషత్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి చిలుక వరుణ్ అత్యుత్తమ ప్రతిభను కనబరిచాడు. మేడ్చల్ జిల్లాలో అండర్ 16, అండర్ 14 రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సైక్లింగ్ పోటీల్లో చెన్నారావుపేట నంబర్ వన్ కాలనీకి చెందిన చిలుక రవికుమార్ - స్వప్న దంపతుల కుమారుడు వరుణ్ పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనపరిచాడు. రాష్ట్రస్థాయిలో అండర్ 14 విభాగంలో నాలుగో స్థానంలో, అండర్ 16 విభాగంలో ఐదవ స్థానాన్ని సాధించాడు. తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి విజయ్ కాంత్, వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు, సబ్ ఇన్స్పెక్టర్ చిలుక రణధీర్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వరుణ్‌కు సర్టిఫికెట్లను అందించి అభినందించారు. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నాలుగవ, ఐదవ స్థానంలో నిలిచిన చిలుక వరుణ్ ను చెన్నారావుపేట జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మండల విద్యాశాఖ అధికారిని మానుపాటి పాపమ్మ, పిఈటి మంజుల, తల్లిదండ్రులు రవికుమార్ స్వప్న దంపతులు, కాలనీవాసులు, గ్రామస్తులు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడిగా లాకావత్ వీరన్న



**డోర్నకల్ :సెప్టెంబర్ 16: (జనం సాక్షి)** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం రాముతండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ గారి ఆదేశాల మేరకు ప్రధాన అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక వార్డు మెంబర్, చురుకైన యువ నాయకులు "లకావత్ వీరన్న" డోర్నకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ మరియు గ్రామ సర్పంచ్ వినోద్ కుమార్. మరియు గ్రామ నాయకుల మండల కమిటీ నాయకులు ఏకాభిప్రాయంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## గణనాతుడి సన్నిధిలో మహా అన్నదానం



**నిర్మల్ టౌన్,, సెప్టెంబర్ 16:(జనంసాక్షి )** నిర్మల్ పట్టణంలోని గాంధీచౌక్‌లో పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో గణ నాతుడి సన్నిధిలో బుధవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక కౌన్సిలర్ సాదం స్వప్న అరవింద్ హాజరయ్యారు. తొలుత వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు. మహిళలు, వ్యాపారులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం కార్యవర్గ సభ్యులు కౌన్సిలర్ సాదం స్వప్న అరవింద్‌ను శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు శ్రీరామోజీ నరేశ్ (కౌన్సిలర్), ప్రధాన కార్యదర్శి సుముఖం అన్వేశ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. కావాలంటే ఇదే వార్తను ఇంకా చిన్నగా, ఈనాడు/జనంసాక్షి పత్రికలో వచ్చే 6--8 లైన్ల ఫార్మాట్‌లో కూడా తయారు చేస్తాను.

# సుందరకాండ పారాయణం మహోత్సవం నీ విజయవంతం చేయండి



**తొర్రూరు , 16సెప్టెంబర్ (జనం సాక్షి):**శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారిమంగళాశాసనములతో, మాతా పిత్రుల దివ్య ఆశీస్సులతో, సుదర్శన నారసింహ పీఠాధిపతులు శ్రీమాన్ గట్టు అరుంధతి రంగాచార్య స్వామివారి ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ రామచంద్ర నర్సింగ్ హోమ్ అధినేతలు డాక్టర్ గీతా రాజేందర్ రెడ్డి తిరుమాలికలో 17-09-2026 గురువారం నుండి 21-09-2026 సోమ వారం వరకు ఐదు రోజుల పాటు సామూహిక సుందరకాండ పారాయణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడుతోంది.చాతుర్మాస్య వ్రతంలో భాగంగా సుందరకాండ పారాయణ 11వ అవృత్తి కార్యక్రమంలో భాగంగా ఈ పారాయణం జరుగుతోంది. శ్రీమద్రామాయణంలో అత్యంత ప్రధానమైనది సుందరకాండ అని, సమస్త కోరికలను తీర్చగల శక్తి సుందరకాండ పారాయణకు ఉన్నదని, హనుమంతుని చరిత్ర మానవులలో ఆత్మస్థైర్యాన్ని, భక్తిభావాన్ని నింపుతుందని స్వామివారు తెలిపారు. శ్రీమాన్ గట్టు అరుంధతి రంగాచార్య స్వామివారు రెండు మాసములు ఏకదీక్షతో చేపట్టిన ఈ పారాయణంలో భాగంగా, 5 రోజులకు ఒక అవృతి చొప్పున మొత్తం 12 అవృత్తులు కొనసాగుతున్నాయని, అందులో భాగంగానే ఈ ఐదు రోజులు ఈ గీత రాజేందర్ రెడ్డి గృహంలో పారాయణం జరుగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పారాయణ కార్యక్రమం జరుగుతుంది.1వ రోజు, 1 నుండి 15 సర్గల వరకు - సీతా సందర్శనం,2వ రోజు, 16 నుండి 27 సర్గల వరకు - త్రిజటా స్వప్నం 3వ రోజు, 28 నుండి 38 సర్గల వరకు - చూడామణి ప్రదానం,4వ రోజు, 39 నుండి 54 సర్గల వరకు - లంకా దహనం 5వ రోజు, 55 నుండి 68 సర్గల వరకు సుందరకాండ పూర్తి అవుతున్నందున భక్తులు అందరూ ఈ పారాయణంలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొని పెరుమాళ్ల కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైపు

### సంక్షేమ పథకాలు అమలు చెయ్యడంలో కాంగ్రెస్‌కు సాటిలేదు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ వెల్లడి



**జనం సాక్షి ఎల్క్ తుర్తి సెప్టెంబర్ 17::**మండల కేంద్రములో విలేకర్ల సమావేశములో మండల పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలు అందించడంలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని అలాగే ఇంద్రమ్మ ఇండ్లు వృధాప్య. వికలాంగుల. చేనేత కార్మి క వాటితో పాటు రోడ్లు మురికి కాలువలు తొలగింపుతో పాటు ప్రజల కు విద్య వైద్యం మొదలగు ప్రజా శ్రేయస్సుకోసమే ప్రభుత్వం పనిచేస్తుందన్నారు గత పాలకులు 10ఏండ్ల పాలనలో ప్రజల కు ఒరిగింది ఏమి లేదని అప్పుల కుప్ప తప్ప సంక్షేమ పథకాలు శూన్యమని వెయ్యుల కోట్ల రూపాయలు దండుకుని తెలంగాణ రాష్ట్రాన్ని కనీసం పేదరికాన్ని చూడకుండా దొరల పాలనగా మార్చారని అన్నారు ఈ రోజు తెలంగాణ ను ఇశీచింది తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ప్రభుత్వం మరింత అండగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతి యువకులకు వారి జీవిత సంక్షేమం కోసంప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని అన్నారు.సోసల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేకంగా మెస్ ఛార్జీలు పెంచిన ప్రభుత్వం...ఆడపిల్ల చదువులకోసం ప్రత్యేకంగా మెనూ ను ఏర్పాటు చేసి రాగి జావా ఉక్మ తో పాటు వివిధ రకాల పండ్లను కూడా అందిస్తున్నారని అన్నారు.1,487 మంది విద్యార్థులకు ప్రతిరోజూ పోషకాహార అల్పాహారంలివిద్యార్థుల భవిష్యత్తు కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ అభినందనీయం అనిమండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 1,487 మంది విద్యార్థులకు ప్రతిరోజూ పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించే స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్ అమలు చేయడం పట్ల ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ గారు హర్షం వ్యక్తం చెస్ ప్రతిరోజూ నాణ్యమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం అందనుంది. విద్యార్థులకు ఎంతో గొప్ప ప్రయోజనం. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ఈ కార్యక్రమం ఎంతో అండగా నిలుస్తుంది" అని అన్నారు.ఎల్కతుర్తి మండలంలోని 1,487 మంది విద్యార్థులు కూడా భాగస్వాములు కావడం ప్రత్యేకంగా గర్వించదగ్గ విషయమని ముప్పు శ్రీనివాస్ పేర్కొన్నారు.ఉదయం పూట ఆకలితో పాఠశాలకు వచ్చే పరిస్థితి లేకుండా విద్యార్థులకు ఇడ్లీ, దోశ, పూరీ, ఉప్మా, మిల్లీని ఇడ్లీ వంటి పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం వల్ల పిల్లల్లో ఏకాగ్రత, హాజరు, చురుకుదనం పెరుగుతాయని అన్నారు.ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా, ఉత్సాహంగా పాఠశాలకు వచ్చి చదువుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని లక్షసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నదే ఉద్దేశ్యమని వారు ఈ సందర్భంగా తెలిపారు

# స్వయం సహాయక సంఘాల మహిళలకు లక్ష్య సాధనపై అవగాహన

**దిలావర్‌పూర్, సెప్టెంబర్ 16 (జనం సాక్షి):**మండల కేంద్రంలోని చైతన్య మండల సమైక్య కార్యాలయంలో బుధవారం విజన్ బిల్డింగ్, నమూనా మండల సమాఖ్యపై ఒక్కరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓరుగల్లు మండల సమైక్యకు చెందిన సీనియర్ సీఆర్‌పీలు సీహెచ్ అనూష, అనిత హాజరై సభ్యుల యాజమాన్యం, నియంత్రణలో సమాఖ్యలు పనిచేసే విధానం, ఆర్థిక అంశాలు, సమస్యల పరిష్కారంపై అవగాహన కల్పించారు.లక్ష్య సాధనకు దూరదృష్టి, ధ్యేయం, లక్ష్యాలు, వ్యూహాలు, కార్యాచరణ ప్రణాళిక (వీఎంఓఎస్‌ఏ) రూపొందించుకోవాలని సూచించారు.





ఎవరు ఏ పని చేయాలి, ఎప్పుడు పూర్తి చేయాలి అనే అంశాలను ముందుగానే నిర్దేశించుకోవాలని తెలిపారు. నిర్ణయించిన కార్యక్రమాలకు గడువు తేదీ తప్పనిసరిగా ఉండాలని వివరించారు.అలాగే లక్ష్యాలు నిర్దిష్టమైనవి, కొలవదగినవి, సాధించదగినవి, అవసరాలకు సంబంధించినవి, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తయ్యేలా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో ఏపీఎం అడ్డిగ భోసు, సీసీలు సాయన్న, పోశెట్టి, ముత్యం, శ్రీనివాస్, 22 గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు, వీఓఏలు, అకౌంటెంట్, ఆపరేటర్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో తాండవ కృష్ణ ప్రతిభ




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 16, (జనం సాక్షి)**రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, ప్రాంతానికి గుర్తింపు తీసుకొచ్చిన తాండవ కృష్ణను జడ్‌పిఎస్‌ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి రఘుబాబు, పిఈటి కిన్నెర పద్మ, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు .ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఘనంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల11నుండి13వరకు బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో తాండవ కృష్ణ తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జట్టు ప్రథమ స్థానంలో నిలిచేందుకు చేసిన కృషి, పట్టుదల, క్రమశిక్షణతో చేసిన సాధన అభినందనీయమని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణను పెంపొందిస్తాయని ఆయన అన్నారు. తాండవ కృష్ణ భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని పతకాలు సాధించి ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాల స్థాయి నుండే విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర సాయి పోటీల్లో రాణించి పాఠశాలకు కీర్తి గడించిన తాండవ కృష్ణను ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యారాణి, రాజేశ్వరి, వెంకటేశ్వర్, సునీత, సత్యనారాయణ, శివ, వసంత్, రత్నం, శంకర్, తిరుపతి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మత్తుకు బానిసై జీవితాల్ని చిత్తు చేసుకోకండి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 16, (జనంసాక్షి)**మత్తుపదార్థాలకు బానిసై జీవితాల్ని చిత్తు చేసుకోవద్దని అధ్యాపకులు విద్యార్థులకు సూచించారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ పై కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆంగ్ల అధ్యాపకుడు డాక్టర్ సింగతి ఉపేందర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితాలను మత్తు పదార్థాలు, మద్యం, ధూమపానం, గంజాయి కోకిన్ మొదలైన మత్తు పదార్థాలకు అలవాటై తమ జీవితాలను నాశనం చేసుకొని తల్లిదండ్రులకు పుత్రిశోకాన్ని మిగులుస్తున్నారని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను చిత్తు చేసుకోవద్దని అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ అవునూరి అంజయ్య మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల బారిన పడి పెడదారిన పడుతుందని అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. తెలంగాణ అభివృద్ధి చెందడం అంటే యువత పెడదారిన పట్టకుండా రాజకీయ నాయకులు, ప్రభావ వర్గాలు, టీచర్స్, లెక్చరర్స్, స్వచ్ఛంద సంస్థల మద్దతు ఉండాలన్నారు. యువత పెడదారిన పట్టకుండా చూడాలని ఆకాంక్షించారు. అనంతరం ఈనాడు ఈటీవీ సౌజన్యం తో సమాజంపై ఎలినోవ ప్రభావం అంశం పై వ్యాసరచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల సీనియర్ లెక్చరర్ కృష్ణవేణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సోమయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెడికల్ క్యాప్ నిర్వహణ



**సారంగాపూర్, సెప్టెంబర్ 16(జనం సాక్షి)** జామ్ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ మరియు మైనార్టీ గర్ల్స్ హాస్టల్ చించోలి బిలో పిల్లల అబ్దుల్ డాక్టర్ అబ్దుల్ జావేద్ గారు మెడికల్ క్యాంపు నిర్వహించారు పిల్లలకు ను పరీక్షించి వైద్యం అందించి టాబ్లెట్లను పంపిణీ చేశారు అవసరమైన 35 మంది పిల్లలకు రక్త పరీక్షలు చేశారు అలాగే ఈగలు దోమలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అలాగే హాస్టల్ వంటశాల గదిని తనిఖీ చేశారు వ్యాధుల పొట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు వారితో పాటు డాక్టర్ ఆలీ, సూపర్వైజర్ కృష్ణమోహన్ గౌడ్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రవీణ్, నర్సింగ్ ఆఫీసర్ రజిత ,ఫార్మసిస్ట్ జైపాల్ , సలీం, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# పత్తి, వరి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**కౌటాల సెప్టెంబర్ 16 జనం సాక్షి** పంటలపై అధిక మందులు వాడకుండా అవసరం అయితేనే మోతాదులో వాడాలని వ్యవసాయ అధికారులు తెలిపారు.మండల కేంద్రంలోని తాటిపల్లి,మొగడ్ ధగడ్ ,బాలేపల్లి గ్రామాల్లో పత్తి,వరి పంటలను కృషి విజ్ఞాన కేంద్రం కొమరంభీమ్ శాస్త్రవేత్తల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రైతుల పొలాల్లో పత్తి పంటలో గులాబీ రంగు, ఆకు ముడత, తామర పురుగు లాంటి వ్యాధులను నిర్ధారించారు.వాటి నివారణకు ఎకరాకు 5లింగకర్షక బుట్టలు ఏర్పాటు చేయాలి.వేప నూనె 5మి.లీ నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు.వరి పంటలో కాండం తొలుచు పురుగు, ఉల్లికోడు,అగ్గి తెగులు వ్యాధులను గుర్తించారు. కాండం తొలుచు నివారణకు ఎకరాకు 10పక్షి స్థావరాలు ఏర్పాటు చేయాలి.ఉల్లికోడుకు కార్బోఫ్యూరాన్ 3+ గుళికలు వేయాలి.వరి పంటలో నీటిని నిలిపి ఉంచకుండా, అవసరమైనప్పుడే పెట్టాలని తెలిపారు.కార్యక్రమం లో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కొమరం భీమ్ కో ఆర్డీ నేటర్ డా.ఎమ్ మధు, కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా. ఎన్ . మహేష్, ఎక్స్టెన్షన్ శాస్త్రవేత్త పి, సాధ్వి,మండల వ్యవసాయ అధికారి బీ నాగ రాజు, వ్యవసాయ విస్తరణ అధికారి ఘన్‌శ్యామ్,జయ,వాహిని చారిటబుల్ సంస్థ ప్రోగ్రాం ఆపరేటర్ సుమలత, రైతులు రాచకొండ విలాస్ ఉపాసె బిక్కజి పాల్గొన్నారు.

### టీఆర్ఎస్ కార్మిక సంఘం

# జిల్లా అధ్యక్షుడిగా కోట్ల నారాయణ




**నిర్మల్ టౌన్ : సెప్టెంబర్ 16,(జనంసాక్షి )** తెలంగాణ రక్షణ సమితి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా కోట్ల నారాయణను నియమించినట్లు పార్టీ జిల్లా కన్వీనర్ డాక్టర్ చంద్రప్రకాశ్ తెలిపారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో కోట్ల నారాయణ పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కోట్ల నారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షురాలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్టం చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వంపై పోరాటం చేస్తామని తెలిపారు.

# పెద్ద పేట కార్డెన్ సెర్చ్‌లో ఇద్దరిపై కేసు నమోదు



**భీమిని సెప్టెంబర్ 16. జనం సాక్షి** భీమిని మండలంలోని పెద్ద పేట గ్రామంలో బుధవారం పోలీసుల అధికారుల ఆదేశాల మేరకు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. కాటన్ సెర్చ్ లో భాగంగా ద్విచక్రవాహనాల పేపర్లను పరిశీలించడంతోపాటు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించడం జరిగిందని ఎస్సై కోటేశ్వర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం 46 ద్విచక్ర వాహనాలు మూడు ఒక టాటా ఎస్ మరియు మూడు ఆటోల పత్రాలను పరిశీలించడంతోపాటు. ఇండ్ల సోదా చేయగా గ్రామానికి చెందిన షేక్ ఇస్మాయిల్ అనే వ్యక్తి వద్ద నుండి 5 లీటర్ల గుడుంబా మరియు సొండ్ల వెంకటేష్ వద్ద నుండి 8 180 ఎం ఎల్ మందు సీసాలను స్వాధీనం చేసుకొని అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగినదని. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండటంతో పాటు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని పరిచయం లేని వ్యక్తులు గ్రామాల్లో కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని పాత్రలన్నీ వాహనంలో ఉంచుకొని పోలీసుల తనిఖీలు చూపించాలని సూచించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ కాటన్ సెర్చ్‌లో కన్నెపల్లి ఎస్సై విక్రం తాండూర్ ఎస్సై ఇద్దరూ ఏఎస్ఐలు ఇద్దరు హెడ్ కానిస్టేబుల్ 12 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు కృతజ్ఞత సభ



**ఖానాపూర్ సెప్టెంబర్ 16 (జనం సాక్షి)** ఎస్టి రిజర్వేషన్ 6 శాతం నుండి 10 శాతానికి పెంచి నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న తరుణంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభ విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి భూక్య ఝాన్సన్ నాయక్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈనెల 17వ తేదీన నియోజకవర్గ కేంద్రంలోని ఏఎంకె ఫంక్షన్ ప్లాజాలో ఏర్పాటు చేస్తున్న ఈ సభకు ఎస్టి వివిధ విభాగాల బాధ్యులు, ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# ఏళ్ల నీటి సమస్యకు సర్పంచ్ రాజ్‌కుమార్ కృషి



**నెన్నెల, సెప్టెంబర్ 16 (జనం సాక్షి)** గంగారం గ్రామపంచాయతీ 8వ వార్డులో కొన్నేళ్లుగా నెలకొన్న తాగునీటి సమస్యకు సర్పంచ్ జాడి రాజ్‌కుమార్ కృషితో పరిష్కారం లభించనుంది. వార్డు ప్రజల సమస్యను ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన ఎమ్మెల్యే బోర్‌వెల్ ఏర్పాటుకు సహకరించారు. దీంతో సర్పంచ్ రాజ్‌కుమార్ నూతన బోర్‌వెల్‌కు శంకుస్థాపన చేశారు. ఏళ్లుగా నీటి ఇబ్బందులు పడుతున్న తమ సమస్య పరిష్కారం కానుండటంతో వార్డు ప్రజలు ఎమ్మెల్యే గడ్డం వినోద్, సర్పంచ్ రాజ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, యువ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు వెలుగులకు దూరమైన చెన్నాపూర్ ఎస్సీ కాలనీ

### పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి సర్పంచ్

**భీమిని సెప్టెంబర్ 16. జనం సాక్షి** మంచిర్యాల జిల్లా భీమిని మండలంలోని పెద్ద పేట గ్రామపంచాయతీ చెన్నాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో వీధి దీపాలను అమర్చకపోవడంతో ఎస్సీ కాలనీ ప్రజలు చీకట్లో మగుతున్నారు. రాత్రి వేళల్లో బయటకు వెళ్లడానికి జంకుతున్నారు. చిన్నపిల్లలు బయటికి పోవాలంటేనే హడలెత్తి సర్పంచ్ మరియు కార్యదర్శికి పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని. వీధి దీపాలు లేకపోవడంతో పాములు తేళ్లు రోడ్లపై సంచరిస్తున్నాయని ఎటు పోతే ఏవి సర్పం కాటేస్తుందో అనే భయంతో భయం భయంగా బయటికి వెళ్లి రావడం జరుగుతుందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న కార్యదర్శి కాలనీ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



సర్పంచ్ కూడా పలుమార్లు చెప్పిన విని విననట్లు వ్యవహరిస్తున్న తీరు బాధ్యతను మర్చిపోయినట్లు ఉందని కాలనీ ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి వీధి దీపాలను అమర్చి కాలనీ ప్రజలకు వెలుగును అందించాలని అంటున్నారు.

# దళిత న్యాయవాదికి న్యాయం చేయాలి




**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 16,(జనంసాక్షి ):** దళిత న్యాయవాది కుటుంబాన్ని వేధిస్తున్న ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆలిండియా ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్ ఫోరం చైర్మన్, సుప్రీంకోర్టు అడ్వకేట్ వడ్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్ చేశారు. బుధవారం నిర్మల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విజయనగరం కాలనీలో నివాసముంటూ జిల్లా కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న ఆర్. రత్నరావు ఇంటి బోరుబావిపై తప్పుడు ఫిర్యాదు చేసి అధికారులు బోరు తొలగించారని, అనంతరం అందులో రాళ్లు, మట్టి నింపారని ఆరోపించారు. కులం పేరుతో దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పీ, డీఎస్పీలకు ఫిర్యాదు చేసినా రెండు మూడు వారాలుగా స్పందన లేదన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. సమావేశంలో ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రాజలింగం, ఐహెచ్ఆర్సీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం. అర్చన, జిల్లా అధ్యక్షుడు కే. వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాములపల్లిలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 16(జనంసాక్షి).** పోషణ మాసం సందర్భంగా శ్రీరాములపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ టి రాజేందర్, ఉప సర్పంచ్ అన్న తిరుపతి, జిల్లా సంక్షేమ అధికారిణి ఇపి ప్రేమలత, సీడీపీఓ శిరీష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శిశు సంక్షేమ అధికారిణి మాట్లాడుతూ పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. పిల్లలకు జంక్ ఫుడ్ పెట్టవద్దని, దానివల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని సూచించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తక్కువ ధరలో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. తరువాత చిన్నారికి అన్న ప్రాసన చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్ సరస్వతి, ప్రతం కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, హై స్కూల్ ఉపాధ్యాయులు సురేందర్, రామయ్య, విఓఏ అధ్యక్షురాలు కే అనిత, ఐసిపి ఎస్ సంధ్య, అంగన్వాడీ టీచర్లు ఏ భాగ్య, ఎస్ రమ, రెహానా సుల్తానా, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటి రిజిస్ట్రేషన్ కోసం ధ్రువీకరణ పత్రం ఇవ్వాలి
## జిపి అధికారులను కోరుతున్న బాధితుడు



స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 16 (జనం సాక్షి): తన పేరు మీద ఉన్న ఇంటిని తన కుమారుని పేర చేయించేందుకు గ్రామపంచాయతీ కార్యాలయం నుండి ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని బాధితుడు గుగులోత్ దేవా గ్రామపంచాయతీ కాధికారులను కోరుతున్నాడు. గుగులోత్ దేవ తెలిపిన వివరాల ప్రకారం చిల్పూర్ మండలంలోని ఫతేపూర్ గ్రామంలో తనకు గత కొన్ని సంవత్సరాలుగా సొంత ఇల్లు ఉన్నదని అన్నారు. ఆ ఇంటికి ఇంటి పన్ను నల్ల పన్ను కూడా కడుతున్నానని తెలిపారు. తన పేరు మీద ఉన్న ఇల్లును తన కుమారుని పేరు మీద చేయించుదామని రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కి వెళ్లగా ఇల్లు తమదేఅని ధ్రువీకరణపత్రంకావాలని వారు చెప్పడం జరిగిందన్నారు. ధ్రువీకరణ పత్రం కోసం గ్రామపంచాయతీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న కార్యదర్శి ఇవ్వడం లేదని బాధితుడు తెలిపారు. గ్రామ ప్రజాప్రతినిధులు స్పందించి ధ్రువీకరణ పత్రం ఇప్పించాలని కోరుతున్నాడు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్‌ను వివరణ అడగగా ధ్రువీకరణ పత్రం కోసం దేవా వచ్చిన మాట వాస్తవమే అని, తాను ధ్రువీకరణ పత్రం ఇవ్వనని అనడం లేదని, దేవా ఇల్లు ప్రభుత్వ భూమిలో ఉందని తమ దృష్టికి రావడంతో, పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి గ్రామంలో విచారణ చేసిన అనంతరం ఇస్తానని చెప్పడం జరిగిందన్నారు.

## నాయకపోడ్ సేవా సంఘం జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- జిల్లా అధ్యక్షుడిగా గుంటి రమేష్
- ప్రధాన కార్యదర్శిగా తైనేని శంకర్
- నూతన కమిటీకి నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు మేసినేని రాజన్న



కాటారం, సెప్టెంబర్ 16,( జనం సాక్షి): కాటారం మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం నాయకపోడ్ సేవా సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నాయకపోడ్ సేవా సంఘం జిల్లా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. జిల్లా అధ్యక్షుడిగా గుంటి రమేష్, ప్రధాన కార్యదర్శిగా తైనేని శంకర్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేసినేని రాజన్న నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మేసినేని రాజన్న మాట్లాడుతూ నాయకపోడు కులస్తుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సామాజిక అభ్యున్నతి కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కులస్తులంతా ఐక్యంగా ఉండి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు గుంటి రమేష్, ప్రధాన కార్యదర్శి తైనేని శంకర్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘం నాయకులు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకపోడు కులస్తుల సమస్యలను పరిష్కరించేందుకు, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని నాయకపోడు కుటుంబాలందరినీ సంఘం పరిధిలోకి తీసుకువచ్చి ఐక్యతను పెంపొందిస్తామని పేర్కొన్నారు. గౌరవ అధ్యక్షులుగా సుంకరి మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గాదె రవీందర్, ఉపాధ్యక్షులు బెల్లంకొండ పోచయ్య, బద్ది సంతోష్,కోశాధికారి గంట నవీన్, సంయుక్త కార్యదర్శి గాదె గట్టయ్య, సాంస్కృతిక కార్యదర్శి చింతల సాయికిరణ్, ఎన్నికయ్యారు . సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, యువతను సంఘ కార్యకలాపాల్లో భాగస్వాములను చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను నాయకపోడు కులస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గాండ్ల రామచందర్, భోజన్న, గొట్టం భూమయ్య, మాంత నాగరాజు శంకర్, నాయకపోడు నాయకులు తోట రాకేష్,తైనేని అంజి, గుంటి నాగరాజు, కల్వపల్లి రాజబాబు, కల్వపల్లి లింగయ్య, కల్వపల్లి రమేష్, బచ్చేల సతీష్, కాలనేని దేవేందర్, నాయకపోడు కులస్తులు, సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక
## ఎంఈఓ లక్ష్మణ్ బాబు




మల్హర్ , సెప్టెంబర్ 16 (జనం సాక్షి) మల్హర్‌రావు మండలంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా 15 మందిని ఎంపిక చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి జి. లక్ష్మణ్ బాబు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 16న కొయ్యూరు ఎంఆర్సీ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఎంపికైన ఉపాధ్యాయుల పేర్లను ప్రకటించారు.ఎంపికైన వారిలో ఎల్. రాజు నాయక్, పి. మానస, సిహెచ్. పూర్ణచందర్, జి. తిరుపతి, బి. రమేష్, కె. రాధిక, ఎం. నర్సయ్య, పి. సత్యనారాయణ, డి. చంద్రశేఖర్, జి. శ్రీనివాస్, ఎం. శ్రీనివాస్, టి. మహిపాల్, పి. తిరుపతి రెడ్డి, బి. సాంబయ్య, ఎం. రమేష్ ఉన్నారు.అలాగే, ఎంపీపీ ఎస్ వెల్మలపల్లి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఎస్. సురేష్, కె. గంగారాజులకు ప్రత్యేక సన్మానం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి

### సీపీ అంబర్ కిషోర్ ఝా



మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 16 , జనంసాక్షి వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. మంచిర్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలను సీపీ స్వయంగా సందర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపాల నిర్వాహకులతో మాట్లాడి ఉత్సవాలను పోలీసుల అనుమతులు, నిబంధనలకు లోబడి నిర్వహించుకోవాలని సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదని, మండపాల వద్ద విద్యుత్ అలంకరణలు, వైరింగ్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద నిర్వాహకులు 24 గంటలూ అందుబాటులో ఉండాలని,భద్రత కోసం తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పెట్రోల్ కార్స్,బ్లూకోల్ట్స్ సిబ్బందితో 24 గంటలూ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు సీపీ తెలిపారు.ప్రతిరోజూ పోలీసు అధికారులు గణేష్ మండపాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లు, భక్తులకు అందుతున్న సౌకర్యాలు,ఇతర పరిస్థితులను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని తెలిపారు. మండపాల నిర్వాహకులు కూడా పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.నిమజ్జనం పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, పోలీసుల సూచనలను పాటిస్తే గణేష్ ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతంగా నిర్వహించుకోవచ్చని సీపీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మండపాల వద్ద ఏవైనా అనుకోని సంఘటనలు లేదా అనుమానాస్పద పరిస్థితులు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీపీ సూచించారు. సీపీ వెంట మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్,ఏసీపీ ఆర్.ప్రకాష్, ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు తదితర పోలీసు అధికారులు ఉన్నారు.

### దరఖాస్తు చేసుకున్న ప్రతి గీత కార్మికునికి
# షరతులు లేకుండా గీత వృత్తి పింఛన్ మంజూరు చేయాలి

### కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్



ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 16(జనంసాక్షి). ములుగు జిల్లాలో కల్లుగీత వృత్తి పెన్షన్‌కు దరఖాస్తు చేసుకున్నా వారందరికీ ఎటువంటి షరతులు లేకుండా ప్రతి గీత కార్మికునికి వృత్తి పింఛన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కి మరియు శిశుసంక్షేమ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకి విజ్ఞప్తి చేస్తున్నామని రవిగౌడ్ తెలిపారు. కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని సిఐటియు ఆఫీసులో బుర్ర జనార్ధన్ గౌడ్ అధ్యక్ష తన జరిగింది. ఈ సమావేశాన్ని ముఖ్య అతిథిగా హాజరైన రవిగౌడ్ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి వృత్తి పింఛన్ మంజూరు చేయాలని అన్నారు. చిన్న చిన్న కారణాలతో పెన్షన్ రద్దు చేయడం సరి అయింది కాదని అన్నారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన నాయకులకు ఒకసారి ఎమ్మెల్యే అయినా రెండుసార్లు ఎమ్మెల్యే అయినా అన్నిసార్లుపింఛన్ వస్తుంటే చేయుత పింఛన్లకు అన్ని అడ్డంకులు ఎందుకని అన్నారు. ఎటువంటి షరతులు లేకుండా దరఖాస్తు చేసుకున్న అన్ని రకాల పెన్షన్లకు మంజూరు చేయాలని ఈ సందర్భంగా వారు కోరడం జరిగింది. దరఖాస్తు తేదీలను లాస్ట్ తేదీని ప్రకటించకుండా నిరంతరంగా పెన్షన్ల ప్రక్రియ ఉండాలని వారి సందర్భంగా కోరారు. పింఛన్ అనేది సామాజిక భద్రత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, పులి రమేష్ గౌడ్, మునిగాల సురేష్ గౌడ్, కునూర్ సాగర్ గౌడ్, ఉయ్యాల మధుకర్ గౌడ్, శోభన్ గౌడ్ మంద రాజు గౌడ్, రత్నాకర్ గౌడ్, పైడిమల్ల భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 97ను తక్షణమే రద్దు చేయాలి

- బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు బోంకూరి మహేష్
- బిఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్ట్




స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 16 (జనం సాక్షి): ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 97ను తక్షణమే రద్దు చేయాలని బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు బోంకూరి మహేష్ అన్నారు. విద్యార్థుల సమస్యలపై ఆందోళన చేయకుండా ఉండడం కోసం బుధ వారం బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు బోంకూరి మహేష్‌ను, తానేదార్ పల్లి వార్డు సభ్యుడు, విద్యార్థి, యూత్ నాయకుడు గుండె రంజిత్ ను పోలీసులు ముందస్తు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు బోంకూరి మహేష్ మాట్లాడుతూ ఎలాంటి పిలుపు ఇవ్వక ముందే అరెస్టులు చేయడం ప్రభుత్వ భయానికి ఇదే నిదర్శనమని అన్నారు. పిలుపు లేకున్నా ముందస్తు అరెస్టులు చేయడంలో ప్రభుత్వం ఎందుకింత ఆందోళన చెందుతుందని, అరెస్టులు కాదని,సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. అక్రమఅరెస్టులతో ఉద్యమా లను ఆపలేరని అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వ వైఖ రికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని, విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విద్యార్థుల భవిష్యత్తు కోసం హక్కుల సాధన కోసం మా పోరాటం ఆగదని అన్నారు.

## గుత్తి గోయల గుడాలలోని రక్తహీనత కేసులను గుర్తించి వారిని తగిన వైద్యం చేయాలి

- ప్రైవేట్ హాస్పటల్ యజమాన్యంతో సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక కార్యక్రమం
- ములుగు టీ- హబ్, జిల్లా రాపిడ్ యాక్షన్ టీం ను సందర్శించిన కీటక, జనిత వ్యాధుల నియంత్రణ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పద్మజ



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 16(జనంసాక్షి).** జ్వరము వచ్చిన గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక శ్రద్ధ వహించి వారి రక్త నమూనాలు సేకరించి మలేరియా వ్యాధి నిర్ధారణ అయితే ప్రత్యేక చికిత్స ద్వారా మలేరియా వ్యాధి పూర్తిగా నయం అయ్యేంతవరకు ప్రత్యేక సేవలు అందించాలని కీటక,జనిత వ్యాధుల నియంత్రణ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పద్మజ,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందినీ ఆదేశించారు. కీటక జనిత వ్యాధుల నియంత్రణ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పద్మజ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీటింగ్‌ని ఉద్దేశించి మాట్లాడుతూ గుత్తి గోయల గుడాలలోని రక్తహీనత కేసులను గుర్తించి, వారిని 'న్యూట్రిషన్ - రిహాబిలిటేషన్ సెంటర్కు' తరలించి రక్తహీనతను పూర్తిగా నయం చేయాలని, ప్రైవేట్ హాస్పటల్ యజమాన్యంతో సీజనల్ వ్యాధులైన మలేరియా డెంగ్యూ వ్యాధుల పట్ల ప్రత్యేక మీటింగ్ నిర్వహించి, ప్రైవేట్ ఆసుపత్రులలో మలేరియా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ కేసుల వివరాలను జిల్లా కార్యాలయానికి పంపించేటట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. పంచాయతీ రాజ్ సిబ్బంది తో సమన్వయపరచుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, జ్వరంతో బాధపడుతున్న వ్యక్తులకు ఆర్డిటి పరీక్షలే కాకుండా, రక్తపూతల నమూనాను సేకరించి, మైక్రోస్కోపిక్ ద్వారా మలేరియా డెంగ్యూ వ్యాధులను నిర్ధారించాలని, ఒకవేళ డెంగ్యూ వ్యాధి నిర్ధారణ అయితే, ఆ వ్యక్తి రక్త నమూనాను 'ఎలీషా' పరీక్ష కొరకు ములుగు టీ- హబ్‌కు పంపించాలని, డెంగ్యూ మలేరియా వ్యాధులు నిర్ధారణ అయితే ఆ గ్రామాలలో జిల్లా రాపిడ్ యాక్షన్ టీం సందర్శించి మలేరియా, డెంగ్యూ నియంత్రణ చర్యలను చేపట్టాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే ల్యాబ్ టెక్నీషియన్లు జ్వరం వచ్చిన వ్యక్తి నుండి రక్త నమూనాలు సేకరించి మైక్రోస్కోపిక్ ద్వారా వ్యాధి నిర్ధారించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ, ములుగు జిల్లాలో సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో జిల్లా వ్యాప్తంగా 240 టీంలను ఏర్పాటు చేసి, వీళ్ళ ద్వారా ఇంటింటి సందర్శన గావించి, జ్వరం పీడితులను గుర్తించి, చికిత్సను అందజేశామని, అన్ని గుత్తి కోయగూడాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించామని, ఆగస్టు మాసంలో 300 మెడికల్ క్యాంపులు, సెప్టెంబర్ మాసంలో ఇప్పటివరకు 135 ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించామని రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ హైదరాబాద్ డాక్టర్ విజయ్ కుమార్, జోనల్ మలేరియా ఆఫీసర్ డాక్టర్ విశ్వశాంతి, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సుధీర్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవితేజ, దుర్గారావు జోనల్ మలేరియా ఆఫీస్ హెచ్ ఇ ఓ సతీష్, సబ్ యూనిట్ ఆఫీసర్స్ వెంకట్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సాంబయ్య, ఆఫీస్ సూపరిండెంట్ విజయబాబు, గణేష్ పాల్గొన్నారు.

## ఉల్లాస్ పరీక్షలను విజయవంతంగా చేసేందుకు లక్ష్యాన్ని పూర్తి చేయాలి

### కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 16(జనంసాక్షి):** జిల్లాకు కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ఉల్లాస్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించి, నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసేలా ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కన్వర్జెన్సీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 20వ తేదీన చేసిన నిర్వహించనున్న ఉల్లాస్ పరీక్షకు ఉల్లాస్ పోర్టల్‌లో నమోదైన ప్రతి మహిళ హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత మండల స్థాయిలోని అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లపై ఉందన్నారు. పోర్టల్‌లో నమోదైన అభ్యర్థులందరినీ పరీక్షకు హాజరయ్యేలా ముందస్తుగా అవగాహన కల్పించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం ద్వారా జిల్లాలో అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులకు విద్యను అందించి, వారిలో చదువు పట్ల ఆసక్తిని పెంపొందించేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా వరంగల్ జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో అడ్మిషన్లు ఆశించిన స్థాయిలో లేవని కలెక్టర్ తెలిపారు. జిల్లాకు కేటాయించిన అడ్మిషన్ లక్ష్యాన్ని పూర్తిచేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అర్హులైన విద్యార్థులు ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా విద్యను కొనసాగించేలా విస్తృత ప్రచారం నిర్వహించి, నిర్దేశిత లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఉల్లాస్ పరీక్షలు, ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల లక్ష్యాలను సాధించేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా డీఆర్‌డీఓ నాగపద్మజ, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, అడల్ట్ ఎడ్యుకేషన్ ఉమ్మడి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి, డీఎంసీ రేణుక, ఓపెన్ స్కూల్ సొసైటీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ సదానందం, వరంగల్ జిల్లా ఉల్లాస్ ఇన్‌చార్జి నాగేశ్వరరావు, వివిధ మండలాల నుంచి హాజరైన అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బార్బర్స్ డే సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా కమిటీ సమావేశం



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 16(జనంసాక్షి).** జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ బార్బర్ డే సందర్భంగా ములుగు జిల్లా నాయి బ్రాహ్మణ సమాజం తరపున జిల్లా అధ్యక్షులు వేల్పుగొండ సతీష్ శు భాకాంక్షలు తెలిపారు. నాయి వృత్తి కేవలం ఉపాధి మాత్రమే కాదని, తరతరాలుగా కొనసాగుతున్న నైపుణ్యం, సేవా వృత్తి అని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆధునిక కాలానికి అనుగుణంగా బార్బర్లకు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ, ఆధునిక పరికరాలు, ఆర్థిక సహాయం, సామాజిక భద్రత, ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలు అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. నాయి బ్రాహ్మణ వృత్తిదారుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలు రూపొందించాలని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న బార్బర్లకు కూడా ప్రభుత్వ పథకాలు సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మురహరి కుమారస్వామి, వేల్పుగొండ రఘువీర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం సతీష్, జిల్లా కోశాధికారి ఎన్ వేణు, నాయకులు ఎం సంపత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నెన్నెలలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**నెన్నెల, సెప్టెంబర్ 16, (జనంసాక్షి)** నెన్నెల మండల కేంద్రంలో బుధవారం నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కంపేల రాజశేఖర్ ఆధ్వర్యంలో, డీసీసీ కార్యదర్శి సుంకరి శ్రీనివాస్, ఎఎంసీ డైరెక్టర్ చెన్నోజి శంకరయ్య అధ్యక్షతన కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు జాడి రాజ్ కుమార్, సర్పంచ్‌లు జలంపల్లి భాస్కర్, కామెర వనిత శంకర్, సీనియర్ నాయకులు గడ్డం సాంబమూర్తి గౌడ్, పురంశెట్టి శ్రీనివాస్, మంచర్ల సతీష్, కొమ్ము భీరయ్య, నెన్నెల మండలం ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు అల్లంపల్లి స్వామి, గట్టు సంతోష్ గౌడ్, నందిపేట శంకర్, కొండు రాహుల్, బిరుదు మల్లేష్, యువకులు మిట్ట వెంకటేష్, మంచర్ల సంజయ్, మిట్ట రాజేష్, రాచర్ల రాజేష్, ధారవత్ రాజ్ కుమార్, శ్రావణ్, దీపక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### నేడు తెలంగాణ విమోచన దినోత్సవం



**లక్ష్మణచందా, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)** తెలంగాణ ఉద్యమంలో భాగంగా 2012, 2013 సెప్టెంబర్ 17న లక్ష్మణచందా మండల తహసీల్దార్ (ఎంఆర్ఓ) కార్యాలయంపై జాతీయ జెండాను ఎగురవేసినట్లు ఉద్యమకారుడు గంగన్న తెలిపారు. ఆ సమయంలో ఉద్యమంలో పాల్గొన్న తనను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి, అరెస్టు చేశారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన సమయంలో పలువురు ఉద్యమకారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని గంగన్న పేర్కొన్నారు. ఉద్యమకారులకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా రూ.25 వేల ఆర్థిక సహాయం, ఇళ్ల స్థలాలు, ఇతర అవసరాలకు సంబంధించిన ప్రయోజనాలు అందిస్తామని చెప్పినప్పటికీ, ఇప్పటివరకు వాటి అమలుపై స్పష్టమైన చర్యలు తీసుకోలేదని అన్నారు. ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని గంగన్న కోరారు. ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తించి, వారికి తగిన గౌరవం కల్పించడంతో పాటు హామీ ఇచ్చిన ఆర్థిక సహాయం, ఇళ్ల స్థలాలు, ఇతర ప్రయోజనాలను త్వరగా అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు అర్థమయ్యే విద్యా బోధన చేయాలి

### జిల్లా కలెక్టర్ కె.హరిత



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16(జనంసాక్షి ):** ప్రభుత్వం పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం గన్నారంలో గల తెలంగాణ మైనారిటీ సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలను ఆకసికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయుల హాజరు పట్టిక, వంటశాల, సరుకుల నిల్వ గది, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో పఠనా సామర్థ్యాన్ని నిర్వహించి వారికి అర్థమయ్యే రీతిలో పాటలను బోధించాలని, విద్యార్థులు 100 శాతం గురుకులంలో ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని, గురుకుల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే భవన నిర్మాణాలు చేపట్టాలి

**అక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీకి భవనాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్ వెంకన్న**



**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే భవన నిర్మాణాలు చేపట్టాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న అన్నారు. బుధవారం హనుమకొండ నగరంలోని గోపాల్‌పూర్, కాజీపేట, ప్రకాశ్‌రెడ్డిపేట, పద్మాక్షి కాలనీ తదితర ప్రాంతాల్లో నిర్మించిన భవనాలను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. భవనాలకు అక్యుపెన్సీ సర్టిఫికెట్ మంజూరు చేయడానికి సంబంధించి నిర్మాణాల స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, భవన నిర్మాణదారులు మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అనుమతి పొందిన బిల్డింగ్ ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అనుమతించిన ప్లాన్‌కు విరుద్ధంగా అదనపు నిర్మాణాలు చేపట్టకుండా, భవన నిర్మాణానికి సంబంధించిన అన్ని నిబంధనలు, ప్రమాణాలను తూచ తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. భవన నిర్మాణం పూర్తయిన అనంతరం అక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో, అనుమతి పొందిన ప్లాన్, వాస్తవంగా నిర్మించిన భవనం మధ్య ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా చూసుకోవాలని కమిషనర్ సూచించారు. నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టడం ద్వారా భవిష్యత్‌లో ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. ఈ పరిశీలనలో సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, టిపీఓ అవినాష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పెంచికలపాడులో
## మొక్కలు నాటిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు



**కుంటాల, సెప్టెంబర్ 16(జనం సాక్షి ):** కుంటాల మండలం పెంచికల్పాడులో పర్యావరణ పరిరక్షణలో భాగంగా పెంచికలపాడు గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ పర్యావరణ ప్రముఖ్ జాదవ్ సాయి కృష్ణ, గ్రామ సర్పంచ్ హిమ్మత్ రావ్ ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవడానికి, భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లింబ కెలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**కుంటాల,సెప్టెంబర్ 16(జనం సాక్షి ):**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లింబ కె గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగింది. సర్పంచ్ సుంకరొళ్ల గీత మహేందర్, ఆర్ఐ ఆడేల్లు, జీపీఓ సాగర్, ఉప సర్పంచ్ ఆమెడా సత్యనారాయణ చేతుల మీదుగా లబ్ధిదారులకు కొత్త కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి ప్రసాద్, రేషన్ డీలర్ జీవన్, వార్డు సభ్యులు చిన్నోళ్ళ అశోక్ రెడ్డి, గౌతమ్, ఏళ్ళ లక్ష్మణ్, ఎఫ్ఏ సాయి, టీఏ కార్తీక్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ దరఖాస్తు గడువు పెంపు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 16, (జనంసాక్షి)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హతలు కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు గడువును ఈనెల 30వ తేదీ వరకు పెంచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ ఏకాంబరం తెలిపారు. ఇప్పటికే పలుమార్లు దరఖాస్తు గడువును పెంచిన నేపథ్యంలో విద్యార్థులు ఈసారి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ గడువులోగా దరఖాస్తు చేసుకొని సంబంధిత ప్రింట్ అవుట్‌లకు సర్టిఫికెట్ల జిరాక్సులను జత చేసి కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ స్టడీ సెంటర్లో అందజేయాలని పేర్కొన్నారు. బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని చెప్పారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులలో అడ్మిషన్లు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు వారికి నచ్చిన సబ్జెక్టులను ఎంచుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ వరకు చదివిన వారు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకొని వెరిఫికేషన్ కాని వారు కళాశాలలో సంప్రదించాలని




వివరించారు. ప్రతి సంవత్సరం బెల్లంపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం నుంచి వందల మంది విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసుకుని పట్టాలు పొందుతున్నారని ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ తెలిపారు. స్థానికంగా లభిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్లను 9959269975, 9640279766, 9502262490 సంప్రదించాలని కోరారు.

## ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల పట్ల ప్రేమతో వ్యవహరించాలి

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత**





**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16(జనంసాక్షి ):** ప్రభుత్వ పాఠశాలలలో చదివే ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల పట్ల ప్రేమతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమగ్ర శిక్ష, భారత కృత్రిమ అవయవాల తయారీ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సహాయ ఉపకరణాల గుర్తింపు నిర్ధారణ శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు చేయూతను అందించాలని, వారు కూడా అందరితో సమానమేనని తెలిపారు. కనుచూపు, ఇతర అవయవాలు సరిగా పని చేయని పిల్లలు, సరిగా నడవలేని పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రేమతో వ్యవహరించాలని, కనుచూపు లేనివారు, నడవలేని వారు కూడా ఉన్నత రంగాలలో రాణిస్తున్నారని, ఐ.ఎ.ఎస్. అయ్యారని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల అభివృద్ధి లను గుర్తించి ఆ దిశగా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. అలింకో సంస్థ సహకారంతో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు సహాయ ఉపకరణాలు అందించడం అభినందనీయమని, పిల్లలు ఈ ఉపకరణాలను సక్రమంగా వినియోగించుకొని ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఉపాధ్యాయులు, అలింకో సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డిజె సౌండ్స్‌తో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదు

**ఆత్మకూరు సిఐ బాబులాల్**

**ఆత్మకూర్, సెప్టెంబర్ 16 (జనం సాక్షి):** బుధవారం నాడు ఆత్మకూర్ మండలంలోని వివిధ గ్రామాలలో అర్ధరాత్రి గణేష్ ఉత్సవాలు ఇతర కార్యక్రమంలో అధిక శబ్దంతో డిజె సౌండ్స్ నిర్వహించడం వలన స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నట్లు అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని డయల్ 112 ద్వారా పిఎస్‌కు నేరుగా వచ్చి కంప్లైంట్ చేయడం జరుగుతుంది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో డీజే అధిక శబ్దం వినియోగంపై సిపి వరంగల్ నిషేధిస్తూ ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆత్మకూరు మండలంలోని డిజె సౌండ్స్ నడిపిస్తున్న వారి వివరాలు ఇలా ఉన్నాయి. కడబోయిన రమేష్ తండ్రి మల్లయ్య, మంతుర్తి నాగులు తండ్రి కొమురయ్య, జగిలపు శివ తండ్రి సదానందం, గ్రామం ఆత్మకూరు, జెల్లెల అజయ్ తండ్రి ఐలు కొమురు, మల్కపేట, ఉడుత సంతోష్ తండ్రి సహదేవ్, నీరుకుళ్ళ, పెరుమాండ్ల వంశీ తండ్రి సారంగం, కామారం , మోట్ల దేవేందర్ తండ్రి ఓదేలు నీరుకుళ్ళ, నిమ్మల మురళి తండ్రి బిక్షపతి, హౌస్‌బుజుర్గ్, వెంపటి శ్రీధర్ తండ్రి రాజయ్య, గూడెప్పాడు, ఉప్పునూతుల నాగరాజు తండ్రి నర్సింహమూర్తి, నీరుకుళ్ళ, సిద్దాని రాకేష్ తండ్రి లింగయ్య, పెంచికల్‌పేట్, మహమ్మద్ అమీర్ పాషా తండ్రి రాజక్, హౌస్ బుజర్గ్, దండుగుడి రాకేష్ తండ్రి వీరస్వామి, కదుదుల రాకేష్ తండ్రి పాపయ్య, అక్కంపేట గ్రామం వ్యక్తులను గుర్తించి భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సెకండ్ క్లాస్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ తహసిల్దార్ ఆత్మకూర్ ముందు పైన తెలిపిన వారిని బైండోవర్ చేయడం జరిగింది.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిబంధనలు పాటించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**

మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) : 2026-27 సీజన్‌లో జిల్లాలోని రైతుల నుంచి వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాగ్రత్తలు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, అధికారులతో కలిసి గ్రామీణ అభివృద్ధి, పౌరసరఫరాల శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ



ఆధ్వర్యంలో 117 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు లోబడి మాత్రమే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ధాన్యం విక్రయించిన రైతులకు ధాన్యం విక్రయించిన 48 గంటల్లోగా చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గుర్తించిన సన్న రకాల ధాన్యానికి మాత్రమే క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఎ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు 2 వేల 461 రూపాయలు, సి గ్రేడ్ ధాన్యానికి 2 వేల 441 రూపాయలుగా ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు, ఆలస్యం కలగకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి, డి.పి.ఎం.లు, పౌర సరఫరాల శాఖ అధికారులు,జిల్లా సమాఖ్య ప్రతినిధులు, ఎ పి ఎం లు, సి సి లు తదితరులు పాల్గొన్నారు



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నూగూర్ వెంకటాపురం సెప్టెంబర్ 15(జనం సాక్షి ): 13 మంది లబ్ధిదారులకు రూ 4,92,000 విలువైన చెక్కులను భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు వెంకటాపురం మండలంలో పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. అనారోగ్యంతో వైద్య చికిత్స పొందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. మొత్తం రూపాయలు 4,92,000/- పంపిణి చేశారు. లబ్దిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు , ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక ప్రగతే లక్ష్యం

**ఇండియన్ బ్యాంక్ మల్కాజ్‌గిరి జెడ్ ఎం సాయిప్రసాద్**



కొత్తగూడ సెప్టెంబర్ 16 (జనంసాక్షి) : మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ స్థానిక ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్‌ను మల్కాజ్‌గిరి జోనల్ మేనేజర్ సాయిప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంక్ పనితీరును సమీక్షించిన ఆయన, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థిక సాధికారతకు సహకరించే ఉద్దేశంతో ఎలక్ట్రిక్ స్కూటీల రుణ పత్రాలను అందజేశారు.?అనంతరం బ్యాంక్ ప్రాంగణంలో సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బ్రాంచ్‌లో ఎదురవుతున్న సమస్యలు, కస్టమర్ సేవలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని బ్రాంచ్ మేనేజర్ కంజర్ల సురేష్ అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని సూచించారు.ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ సాయిప్రసాద్‌ను బ్రాంచ్ సిబ్బంది శాలువాతో సత్కరించారు.

# రిమ్స్ ఆసుపత్రిలో ఎమ్మెల్యే సందర్శన

నెరడిగొండ సెప్టెంబర్15 (జనంసాక్షి): రిమ్స్ ఆస్పత్రిలో నాణ్యమైన వైద్యంతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలని రిమ్స్ డైరెక్టర్ కు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పలు సూచనలు చేశారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలో గల రిమ్స్ ఆసుపత్రిని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో అందజేస్తున్న వైద్యంతో పాటు ఆహారాన్ని పరిశీలించారు.



స్థానిక రోగుల సహాయకులతో మాట్లాడుతూ ఆహార నాణ్యత గురించి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గుడిహత్నూర్ మండలంలోని ముత్నూర్ గ్రామానికి చెందిన విట్టల్ ని పరామర్శించారు. నాణ్యమైన వైద్యం అందించాలని రిమ్స్ డైరెక్టర్ డా.జైసింగ్ రాథోడ్ ను ఆదేశించారు.వీరి వెంట తిరుమల గౌడ్ రవి నాయక్ రాథోడ్ భీంరావ్ దేవేందర్ రెడ్డి భూమన్న సుజీల్ తదితరులు ఉన్నారు.

# వ్యవసాయం క్షేత్రాలను సందర్శించిన శాస్త్రవేత్తలు

చింతలమానేపల్లి సెప్టెంబర్ 16 (జనం సాక్షి) : మండలంలోని డబ్బా, ఆదేపల్లి మరియు బాబాసాగర్ గ్రామాల్లో శాస్త్రవేత్తల బృందం క్షేత్రస్థాయి సందర్శన నిర్వహించి వరి మరియు పత్తి పంటలను పరిశీలించి, పంటల్లో ఏర్పడిన పురుగు మరియు తెగుళ్ల దోమల సమస్యలను గుర్తించి వాటికీ అవసరం అయినా మందులను ఎలా వాడాలో తెలిపారు ఈ క్షేత్ర సందర్శనలో డా. ఎం. మధు, టీఆర్‌వీకే శాస్త్రవేత్త; డా. ఎన్. మహేష్, కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి శాస్త్రవేత్త; డా. ఎన్. సాంధ్య, కృషి విజ్ఞాన కేంద్రం , బెల్లంపల్లి శాస్త్రవేత్తలు ,చింతలమానేపల్లి



మండల వ్యవసాయ అధికారి . కార్తీషా, డబ్బా వ్యవసాయ విస్తరణ అధికారి బి. సిద్ధార్థ, బాబాసాగర్ వ్యవసాయ విస్తరణ అధికారి ఆర్. మీనా పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు

బెల్లంపల్లి, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) : బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని నెన్నెల మండల కేంద్రంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కంపేల రాజశేఖర్ ఆధ్వర్యంలో, మంచిర్యాల జిల్లా డీసీసీ కార్యదర్శి సుంకరి శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ చెన్నోజి శంకరయ్య అధ్యక్షతన కేక్



కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు జాడి రాజ్ కుమార్, సర్పంచ్‌లు జలంపల్లి భాస్కర్, కామెర వనిత శంకర్, సీనియర్ నాయకులు గడ్డం సాంబమూర్తి గౌడ్, పురంశెట్టి శ్రీనివాస్, మంచర్ల సతీష్, కొమ్ము భీరయ్య, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు అల్లంపల్లి స్వామి, గట్టు సంతోష్ గౌడ్, నందిపేట శంకర్, కొండు రాహుల్, బిరుదు మల్లేష్, యువకులు మిట్ట వెంకటేష్, మంచర్ల సంజయ్, మిట్ట రాజేష్, రాచర్ల రాజేష్, ధారవత్ రాజ్ కుమార్, శ్రావణ్, దీపక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాత కాంగ్రెస్ పాతర వలసవాదుల జాతర

పని చేసిన వాళ్ల గతి ఇంతేనా? ఇరవై నాలుగు గంటలు పని చేసి, అన్నం నీళ్లు మానుకుని కష్టపడ్డ వారిని వీధి పాలు చేస్తే.. వీళ్లను నమ్ముకుని ఎక్కువ చేస్తే వచ్చే కిరీటం ఏమీ లేదు. ఉన్నన్ని రోజులు ఇక్కడ ఎంజాయ్ చేద్దాం.. ఆ తర్వాత మళ్లీ ఎవరు వస్తే వాళ్లతో సహజీవనం చేద్దాం అనే ఆలోచనలో వలస వాదులు ఉన్నారు. ఇన్నాళ్లు కష్టపడి తెచ్చిన వెలుగుల్లో చీకటి పొరలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే మూడు సంవత్సరాలు కావస్తున్నా కనీసం పదవులు ఇవ్వకుండా ఎవరు అర్హుల్లో గుర్తించలేని స్థితి. ఈగోలకు వెళ్లి సామాన్యులకు పెద్దపీట వేసే మనస్తత్వం లేని వ్యక్తుల వల్ల పదవులు ఖాళీగా పడి ఉన్నాయి. బెల్లంపల్లి నియోజకవర్గంలో మళ్లీ కాంగ్రెస్ పాలన రావడం ఖాయం. కానీ నాయకుల ధోరణి మారాలి. పార్టీ కోసం పని చేసిన వారి జీవితాలను తీర్చిదిద్దే బాధ్యత తీసుకోవాలి. వలస వచ్చిన వారు రేపు వలస వెళ్లిపోతే ఎవరు దిక్కు? అనేక మంది త్యాగాలపై భోగాలు అనుభవించే వారు బాధ్యతను విస్మరించకుండా ప్రజా నాయకులుగా పేరు తెచ్చుకోవాలి. లేకపోతే బిఆర్ఎస్ ను మించిన అపజయం మూటకట్టుకోవాల్సి వస్తుందని గత చరిత్ర హెచ్చరిస్తోంది. ఇప్పటికైనా పాత కార్యకర్తలను గుర్తించి వారి త్యాగాలకు గౌరవం ఇవ్వాలని సామాన్య కాంగ్రెస్ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

# భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించాలి




స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 16 (జనం సాక్షి) : భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియో గించాలని ఏడిఏ అపర్ణ అన్నారు. చిల్పూర్ మండ లం మల్కాపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున మండల వ్యవసాయ అధికారి నర్సింగా రావు అధ్యక్షతన పాఠశాల భూసార ఆరోగ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భం గా విద్యార్థులకు భూసార పరీక్షల ప్రాముఖ్యత, మట్టి నమూనాల సేకరణ విధానం, నమూనాల విశ్లేషణ మరియు భూసార పరీక్షల వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ అపర్ణ మాట్లాడుతూ, భూసార పరీక్షలు చేయించ డం ద్వారా రైతులు తమ పొలంలోని నేల స్వభా వం, పోషకాల స్థాయి, లోపాలను తెలుసుకోవచ్చు ని వివరించారు. భూసార పరీక్షల ఫలితాల ఆధా రంగా పంటకు అవసరమైన ఎరువులను సరైన మోతాదులో వినియోగించడం ద్వారా అనవసర మైన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, రైతుల ఎరువుల ఖర్చును తగ్గించుకోవడంతో పాటు నేల సారాన్ని కాపాడుకోవచ్చని క్షుణ్ణంగావివరించారు. వ్యవసాయఅధికారి నర్సింగారావు మాట్లాడుతూ విద్యార్థులు భూసార పరీక్షల ప్రాముఖ్యతను తెలుసుకొని తమ తల్లిదండ్రులకు కూడా వివరిం చాలని సూచించారు. రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించడం ద్వారా అవసరానికి మించి ఎరువులు వాడకుండా, ఎరు వుల ఖర్చును తగ్గించుకొని,నేలసారాన్ని కాపాడు తూ, స్థిరమైన వ్యవసాయానికి దోహదపడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్ ఎస్ టి ఎల్ అధికారులు, ఏవో వికాస్ పాటిల్, ఏవో అనురాధా, హెచ్ఎం ఎస్ శ్రీనివాస్,పాఠశాల భూసార ఆరోగ్య కార్యక్రమ కోఆర్డినేటర్ ఎస్ కరుణాకర్ రెడ్డి, మల్కాపూర్ ఏఈఓ ప్రవళిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.